SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

టెక్స్‌మో మోటార్లు & పంపు
Phone: 2347
Grams:
TEXMO
టెక్స్‌మో ఇండస్ట్రీస్, పాత్రుడు రోడ్, విజయవాడ-1

ఆంధ్రపత్రిక

302254

Regd. No H. 506. FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51, సంచిక 311

"విశాఖ ఫ్లోర్ మిల్స్" వారి
ప్రఖ్యాతిచెందిన 'నాగలిబ్రాండ్' మైదా, రవ్వ, ఉప్మా వస్తువులనే ఎల్లప్పుడు వాడండి
విశాఖ ఫ్లోర్ మిల్స్
GRAMS: FLOUR PHONES, OFFICE: 749 MILLS: 372
అల్లూరి సీతారామరాజు రోడ్డు, సూర్యారావుపేట, విశాఖపట్నం 2.

విజయవాడ, మంగళవారం 16-2-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

హిందీకి వ్యతిరేకంగా అల్లర్లకు దిగి రాష్ట్రానికి కళంకం తేవద్దు

ప్రశాంతంగా వ్యవహరించమని ప్రజానీకానికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి

నెల్లూరు స్టేషన్‌లో దురంతం, రాయలసీమలో సాగే దౌర్జన్య చర్యలపట్ల విచారం

అధికారభాష విషయంలో హామీలను చట్టబద్ధం చేసేందుకు కృషి చేస్తామని బ్రహ్మానందరెడ్డి హామీ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు, ఫిబ్రవరి 15

నెల్లూరులో జరిగిన దురదృష్టకర సంఘటనతో నా మనస్సు చలించింది. ఏవో కొన్ని అల్లరిమూకలు కొన్ని అకృత్యాలకు ఉద్యమించటం విచారకరం. అధికార భాష విషయంలో ముఖ్య మంత్రుల సమావేశంలో నేను ఇంతవరకు తెలిపిన మేరకు, చట్టబద్ధమైన హామీలకు సంబంధించి కృషి చేస్తాను ఆంధ్ర ప్రజానీకం యథాపూర్వకంగానే ప్రశాంతముగా ఉండి రాష్ట్రానికి మంచి పేరును నిలబెడతారని ఆశిస్తున్నాను' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈవేళ నెల్లూరులో జరిగిన పోలీసు కాల్పుల విషయమై పత్రికా ప్రతినిధులు అడుగగా చెప్పారు.

విద్యార్థులు ఉదయం హర్తాల్ కార్యక్రమంలో పాల్గొనగా కొన్ని అల్లరి మూకలు స్టేషన్‌ను తగులబెట్టినవనీ, విద్యార్థులు అందు పాల్గొనలేదనీ, వారిని దుండగులు కొడుతున్నారనీ కూడా తమకు వర్తమానం అందిందనీ, అక్కడ ఏ పరిస్థితులలో కాల్పులు జరిగాయో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వచ్చిన అధికార వర్తమానంవల్ల తెలిసిందనీ కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

"ముఖ్యమంత్రుల సమావేశంలో తృప్తికరమైన పరిష్కారం కుదురుతుందని నేను భావిస్తున్నాను. దురదృష్టవశాత్తు ప్రదర్శనములనేవి జరిగితేనే గాని, వివాదం యొక్క పటిమ తెలియని పరిస్థితి ఏర్పడటం యొక్క విచారకరం. అనంతపురంలో కూడా ఈ వేళ విద్యార్థులు హిందీ వ్యతిరేక ప్రదర్శనలు చేసినట్లు వార్త వచ్చింది. తమిళనాడునుంచి ఒక్క కడప విద్యార్థులకేగాక మీగతా చోట్లకు కూడా పనుపు కుంకుమ పంపిస్తున్నట్లు తెలుస్తోంది. ఎట్టి ఉద్రేక పరిస్థితులలోనూ ఆంధ్రవిద్యార్థులు గాని, ప్రజలు గాని, తమ ప్రశాంతతను కోల్పోరాదని మనవి చేస్తున్నాను అంతా మాటు మణిగిందన్న సందర్భంలో నెల్లూరులో ఇట్టి దుర్ఘటన జరగటం చాల విచారకరం.

"రాత్రి వార్తానుంచి కేంద్ర మంత్రి శ్రీ నందా నాతో మాట్లాడారు. వినోబాజీ చెప్పిన త్రిసూత్ర సిద్ధాంతానికి నాకు అభ్యంతరం లేదని తెలిపాను. దౌర్జన్యం తగదని హిందీ వారిపై ఆంగ్ల భాషను గాని, హిందీ భాషేతరులపై హిందీని రుద్దడంగాని కూడదనే వారి వాదంతో ఏకీభవించనివారు ఉందురు. శ్రీ వినోబాజీని ప్రయోపవేశం విరమించి, ప్రాశన చెయ్యవలసిందిగా నేను ఈ వేళ అర్థించాను. వారు విరమించగలరని అశిస్తున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు.

మద్రాస్ - ఢిల్లీ డీలక్స్ ఎక్స్‌ప్రెస్ రద్దు

హిందీ వ్యతిరేక ప్రదర్శకులు నెల్లూరు దక్షిణాది రైల్వేస్టేషన్‌ను దగ్ధంచేసిన దరిమిలా ఈ వేళ సాయంత్రం 4 గంటలకు మద్రాసు సెంట్రల్ స్టేషన్‌నుంచి బయలుదేరవలసిన మద్రాసు—ఢిల్లీ డీలక్స్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడింది.

మద్రాసుకు వస్తున్న గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ—మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్ నెల్లూరుకు ఈవల బిట్రగుంట వద్ద నిల్చివేయబడ్డాయని, అవి ఆలస్యంగా మద్రాసు సెంట్రల్ స్టేషన్ చేరవచ్చునని రైల్వే అధికారులు చెప్పారు.

రాష్ట్రంలో ఇతరచోట్ల పరిస్థితి

హిందీ వ్యతిరేకోద్యమం సందర్భంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో నెలకొన్న పరిస్థితి ఇంకా ఉపశమించలేదు.

ప్రదర్శనలు నిరాహార దీక్షలు కొనసాగుతున్నట్లు కొన్ని సందర్భాలలో విద్యార్థులు

(మిగతా 5 వ పేజీ చూడుడు)

భావే త్రైసూత్ర పథకం

అంగీకరిస్తూ ఇంతవరకు 7 గురు ముఖ్యమంత్రుల సమాచారం

శివగిరి (వార్తా), ఫిబ్రవరి 15 : మద్రాసు రాష్ట్రంలో హిందీ వ్యతిరేక ఆందోళనకు నిరసనగా గతశుక్రవారంనుంచి ప్రాయోపవేశం జరుపుతున్న సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే త్రిసూత్ర పథకాన్ని సమర్థిస్తూ ఇంతవరకు ఏడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భావేకు సందేశాలు పంపారు.

నిన్నరాత్రి, నేటి ఉదయం ఆచార్యభావేతో చర్చలు జరిపిన కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు కూడా మాట్లాడుతూ, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులూ భావే త్రిసూత్ర పథకాన్ని ఆమోదించారని, వారు తమ అంగీకారాన్ని టెలిగ్రాంద్వారా తెలియజేయగలరని చెప్పారు.

మద్రాసు, కేరళ, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రులు తమ అంగీకారాన్ని వ్యక్తంచేస్తూ సందేశాలు పంపారు.

మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు కూడా తమ అంగీకారాన్ని వ్యక్తంచేస్తూ సందేశాలు పంపారు.

ప్రధాని శ్రీ శాస్త్రి, ఫ్రెంచి ప్రధాని శ్రీ పాంపిడో తమ చర్చలు ముగిశాక ఈ నెల 10—న సంయుక్త ప్రకటనపై సంతకాలు చేశారు.

నెల్లూరులో కర్ఫ్యూ అమలు

రౌడీమూకలచే రైల్వే స్టేషన్ దగ్ధం, రైలుబండిపై దాడి: 2 సార్లు పోలీస్ కాల్పులు: ఇద్దరిమృతి

పట్టణమంతటా మహోద్రిక్త స్థితి

స్వకీయ విలేఖరి నెల్లూరు, ఫిబ్రవరి 15 :

ఈరాత్రి నుంచి నెల్లూరు పట్టణంలో కర్ఫ్యూ అమలు జరిపారు. పగలు జరిగిన అల్లర్ల సందర్భంగా రెండు సారు పోలీసులు కాల్పులు సాగించినా పరిస్థితి అదుపులోకి రాక మరీ ఉద్రిక్తంగా తయారైనందున, అధికారులు ఈ చర్య తీసుకున్నట్లు తెలుస్తోంది.

హిందీ వ్యతిరేకోద్యమం తీవ్ర రూపాన్ని దాల్చింది. నెల్లూరు దక్షిణ రైల్వేస్టేషనును రౌడీమూకలు తగులబెట్టారు. ఈ మూకలపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల ఫలితంగా ఇద్దరు మరణించారు. ముగ్గురికి గాయాలు తగిలాయి

ఈ స్టేషనుకు వచ్చిన బిట్రగుంట—గూడూరు ప్యాసింజరు రైలును విద్యార్థులు ఆపుచేసి, ప్రయాణీకులను దిగిపోవలసిందిగా కోరారు రైల్వే స్టేషను అంతా రాళ్ళమయమయింది.

పాసింజర్‌నుండి ప్రయాణీకులంతా దిగివేడంలో, రైలు బిటికీల అద్దాలను పగులగొట్టారు. నెల్లూరు రైల్వే స్టేషనులోని విద్యుత్ గడియారాన్ని మూకలు పూర్తిగా ధ్వంసం చేశాయి. స్టేషన్‌లోని పుస్తకవిక్రయశాల కొంత పాడయింది. దక్షిణ కేబిలుకూడ పాడయింది. కేబిల్ నుకలిపే తీగలను కోసివేశారు.

దక్షిణ వైపున లెవెల్ క్రాసింగ్‌కు సమీపంగా ఉన్న రైల్వే బుట్‌హౌసును పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ స్టేషనులో ఉన్న రైళ్ళు ధ్వనులనీ దూరంగా ఉంచారు. రైల్వేస్టేషన్ అంతా రవుడీమూకలు విసిరిన రాళ్ళతో నిండిపోయింది. జిల్లా కలెక్టరు, జిల్లా పోలీసు—పరింటెండెంట్, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, ఇతర ఉద్యోగులు స్టేషనుకు కాపలా ఉన్నారు. కొంతమంది పోలీసులకు గాయాలు కూడా తగిలాయి. మూకలను అదుపులో పెట్టేందుకు బాష్పవాయువును ప్రయోగించారు కాని ఫలితం లేకపోయినందున కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో ఒకవ్యక్తి మరణించాడు. ముగ్గురికి గాయాలు తగిలాయి.

హిందీ వ్యతిరేకోద్యమం విజృంభించడం కారణంగా నేడు నెల్లూరుపట్టణం అంతా హర్తాల్ జరిగింది. బంగారు, వెండి వర్తకులు, కలపవర్తకులు, బూరగాయల మార్కెట్టు, కాఫీహోటళ్ళు, టోకు వర్తకులు, టీదుకాణాలు అన్నిటినీ మూసివేశారు.

పట్టణంలో రిక్షాలు, బండ్లు కూడ నడవలేదు. బిల్డింగ్‌లోని ఆఫీసుల నన్నిటినీ మూసివేశారు.

హిందీ బోర్డులన్నిటినీ పూర్తిగా తొలగించివేశారు. అక్కడి ప్రధాన తపాలాఫీసు పోస్టల్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో ఉంది. నెల్లూరు సూపరింటెండెంట్ శ్రీ కృష్ణమూర్తి అధ్యక్షతలో పోలీసులు, హోంగార్డు దళాలు పెట్టణం అన్ని ప్రాంతాలనూ కాపలా కాస్తున్నాయి.

పట్టణంలోనికళాశాలలను, హైస్కూళ్ళను, ఇతర విద్యాసంస్థలను, సినిమాహాళ్లను మూసివేశారు.

ఈ కాల్పులలో ఒకరు మరణించారు. ముగ్గురు గాయపడ్డారు. గాయపడ్డవారిలో ఒకరు ఆ తరువాత ఆస్పత్రిలో మరణించారు.

అనంతరం అల్లరి మూకలు నెల్లూరు దక్షిణం స్టేషన్‌కు వెళ్లి, దానిని తగులబెట్టారు. పోలీసులు వచ్చి వారిని చెదరగొట్టారు.

రెండవసారి కాల్పులు

అయితే సాయంత్రం జనం మళ్లీ దక్షిణం స్టేషన్ వద్ద గుమిగూడి, కాపలా ఉన్న పోలీసులమీద దాడి చేశారు. పోలీసులు రెండవసారిగా కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో మరొకరికి గాయాలు తగిలాయి.

మద్రాసు-విజయవాడ రైళ్ల నిలుపుదల

నెల్లూరు స్టేషన్ తగులబెట్టిన ఫలితం

విజయవాడ, ఫిబ్రవరి 15

నెల్లూరు దక్షిణ రైల్వే స్టేషన్ దగ్ధంచేయబడినందువల్ల, అక్కడి మరమ్మత్తు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, అందువల్ల మద్రాసు నుంచి విజయవాడ డివిజన్‌కు వచ్చే రైళ్ళన్నీ నేడు రద్దయినవని ఇక్కడి రైల్వే ఉన్నతాధికారుల ద్వారా నేడు తెలియవచ్చింది.

మద్రాసు—ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్, మద్రాసు—ఢిల్లీ సదరన్ ఎక్స్‌ప్రెస్, మద్రాసు—ఢిల్లీ జనతా, మద్రాసు—హౌరా మెయిల్ నేడు రద్దయినట్లు ప్రకటించబడింది.

హౌరానుంచి మద్రాసు మెయిల్‌మాత్రం విజయవాడవరకువచ్చి, ఇక్కడ ఆగిపోతుంది.

న్యూఢిల్లీ—మద్రాసు సదరన్ ఎక్స్‌ప్రెస్, ఢిల్లీ—మద్రాసు జనతా, ఢిల్లీ—మద్రాసు కె. టి. ఎక్స్‌ప్రెస్‌లు సుమారు ఆరుగంటలు ఆలస్యంగా నడుస్తున్నవనీ, ఇవి రేపు మద్రాసు వెళగలవని తెలుస్తున్నది.

వాల్తేరు, హైదరాబాదులనుంచి మద్రాసు వైపు పోయే రైళ్ళన్నింటిని విజయవాడ వస్తాయి చేశారు. ఇవి ఇక్కడనుంచి ఎప్పుడు బయలు దేరుతాయో తెలియదు.

హౌరా—హైదరాబాద్ రైలుమాత్రం రైళ్ళ రాకపోకలు హామూలుగా కొనసాగుతున్నవని తెలుస్తున్నది.

ఇక్కడినుంచి నేటి పాయంకాలం మద్రాసు బయలుదేరిన గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌ను బిట్రగుంట వద్ద ఆపివేసినట్లు తెలుస్తున్నది.

నేటి రాత్రి ఇక్కడను వచ్చే హౌరా-కుర్లా ఎక్స్‌ప్రెస్‌ను మెయిల్‌గా మార్చి రేపు ఉదయం మద్రాసు వదిలిపెట్టగలరని తెలుస్తున్నది.

ద్రోణాచలం ఉప ఎన్నికలో కాంగ్రెసు విజయం

స్వతంత్ర అభ్యర్థిపై 15000 ఓట్ల మెజారిటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 15 : ద్రోణాచలం నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి 15000 ఓట్ల మెజారిటీతో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఎన్నికయినట్లు, యీరోజు సాయంత్రం 6 గం.లకు అందిన వార్తనుబట్టి తెలుస్తోంది.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చల్లా రామభూపాలరెడ్డికి 24173 వోట్లు, స్వతంత్రఅభ్యర్థి శ్రీ వెంకటయ్యకు 9138 వోట్లు వచ్చినాయి. 1000 వోట్లు చెల్లలేదు.

ఈ నియోజకవర్గంలోని మొత్తం వోట్ల సంఖ్య 66653.

—:o:—

వైమానికదళం అధికారులకు "వాయుసేన" పతకాలు

బెంగుళూరు, ఫిబ్రవరి 15 : నలుగురు వైమానికదళం అధికారులకు "వాయుసేన" పతకాలు, వైమానికదళం అధికారులు మరి ఇరవై "విశిష్ట సేవా" పతకాలు బహూకరణ ఉత్సవం ఫిబ్రవరి 21 వ తేదీన బెంగుళూరులోని భారత వైమానికదళం శిక్షణవిభాగం ప్రధాన కార్యాలయంలో జరుగుతుంది.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ తరపున విమానదళం ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ అర్జన్ సింగ్ ఈ పతకాలను బహూకరిస్తారు.

ఇటువంటి ఉత్సవము ప్రతిసారి బెంగుళూరులో జరగడం ఆనవాయితీ.

న్యాయవేత్తలతో భక్తవత్సలం చర్చలు

నెహ్రూ హామీలను చట్టబద్ధం చేసే సమస్యపై ముసాయిదా పథకం

మద్రాసు, ఫిబ్రవరి 15 :

ఇంగ్లీషు అధికార భాషగా అవసరమైనంతకాలం కొనసాగగిలదని స్వర్గీయ నెహ్రూ హిందీ యేతరులకు యిచ్చిన వాగ్దానాన్ని, చట్టబద్ధమైన హామీగా రూపొందించే సమస్యపై మద్రాసు ముఖ్యమంత్రి ప్రముఖ న్యాయమూర్తులతోనూ, న్యాయవాదులతోనూ సంప్రదించారు.

ఈ ప్రముఖులను తాము సంప్రదింపులకు ప్రత్యేకంగా ఆహ్వానించామని ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం పత్రికా ప్రతినిధులతో అన్నారు.

మద్రాసు హైకోర్టు ఘాజీ ప్రధానన్యాయమూర్తి శ్రీ రాజమన్నారు, మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీ కె. రాజ అయ్యర్, డా. సి. పి. రామస్వామి అయ్యర్, అడ్వొకేట్ జనరల్ శ్రీ ఎస్. కృష్ణస్వామి రెడ్డియార్ యీ సంప్రదింపులలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు పరిశ్రమలమంత్రి శ్రీ వెంకట్రామన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శికూడ యీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశం ఒక గంటసేపు జరిగింది.

స్వర్గీయ నెహ్రూ వాగ్దానాలను చట్టపరమైన హామీలుగా ఏరూపంలో తయారు చేయాలో యీ న్యాయమూర్తులతో చర్చించినట్లు శ్రీ భక్తవత్సలం పత్రికా విలేఖరులతో చెప్పారు.

"మేము కొన్ని నిశ్చితాభిప్రాయాలకు వచ్చాము. ఈ అభిప్రాయాల ననుసరించి ఒక నివేదిక తయారుచేయవలసి వున్నది. శ్రీ నెహ్రూ వాగ్దానాలను చట్టపరమైన హామీలరూపంలోకి తెచ్చే విషయంలో మనకు కొన్ని నిశ్చితాభిప్రాయాలు వుండాలి" అని శ్రీ భక్తవత్సలం అన్నారు.

రాయలసీమ విద్యార్థుల ప్రదర్శనలు

అనంతపురంలో రైలు ఆపివేత

హైదరాబాద్, ఫిబ్రవరి 15 : కడప, కర్నూలు, అనంతపురం, అదోని, నంద్యాల పట్టణాలలో మొన్న విద్యార్థులు హిందీ వ్యతిరేక ప్రదర్శనలు, ఉద్రేగంపులు జరిపారు. కర్నూలులో విద్యార్థులను చెదరగొట్టేందుకు పోలీసులు బెత్తాలు, బాష్పవాయువు ప్రయోగించవలసి వచ్చింది. అనంతపురంలో విద్యార్థులు బెంగుళూరుకు వెళ్లే పాసింజర్ రైలును 2 గంటలకు పైగా ఆపివేశారు. పట్టాలకు సంబంధించిన ఫిష్ ప్లేట్లు, బోల్టులు తీసివేశారు.

కడపలో వెయ్యి మందికి పైగా కాలేజి విద్యార్థులు మొన్న ఉదయం ప్రశాంతంగా పట్టణ ప్రధాన వీధులగుండా ఊరేగింపు జరిపారు. హిందీ వ్యతిరేక, ఆంగ్ల భాషానుకూల నినాదాలు చేశారు. ఆదాయపు పన్ను అధికారి కార్యాలయం వద్ద, సున్నపురాళ్లపల్లి పోస్టాఫీసు వద్ద ఉన్న హిందీ బోర్డులను తొలగించివేసేందుకు ప్రయత్నించారు. కాని లాభం లేక పోయింది. అందుచేత విద్యార్థులు హిందీ అక్షరాలను కొట్టివేశారు. హిందీ విధింపుకు నిరసనగా, విద్యార్థులు విజ్ఞప్తి మేరకు పట్టణంలోని అంగళ్లు, మున్సిపల్ మార్కెట్, హోటళ్లు వగైరా అన్నీ మూసివేయబడినవి. పట్టణంలోని హైస్కూళ్లు, ప్రభుత్వ ఆర్టు కాలేజీ, తదితర పాఠశాలలన్నీ మూసివేయబడినవి.

కర్నూలులో

హిందీ వ్యతిరేకోద్యమ సందర్భంగా నిన్న కర్నూలు పట్టణంలో బస్సు డిపోవద్ద విద్యార్థులు ట్రాన్స్‌పోర్టు బస్సులను ఆపి, పోలీసులపై రాళ్లు రువ్వారు. విద్యార్థుల గుంపును చెదరగొట్టడానికి పోలీసులు బెత్తాలు, బాష్పవాయువు ప్రయోగించవలసి వచ్చింది.

కొందరు పోలీసులకు రాళ్ల దెబ్బలు తగిలాయి. అంతకుముందు ఉన్నత పాఠశాలల, కాలేజీ విద్యార్థులు హిందీ వ్యతిరేక నినాదాలు చేస్తూ ఊరేగింపులు జరిపారు. ఊరేగింపు వెళ్లిన మార్గంలో కనపడిన హిందీ బోర్డులన్నిటినీ క్రిందికి లాగి పారేశారు. హెడ్ పోస్టాఫీసు భవనంపై రాళ్లు రువ్వారు. ఫలితంగా కిటికీలకున్న గాజు తలుపులు పగిలిపోయినవి. ఆ తరువాత గవర్నమెంటు ప్రెస్ ఆవరణలో కుప్పగా పడివున్న పనికిరాని కాగితాలను తగులబెట్టారు. అగ్నిమాపకదళం వారు వెంటనే అక్కడికి వెళ్లి మంటలను ఆపారు.

విజయవాడ నూతన ఆస్పత్రి పథకాలు

ప్రభుత్వ పరిశీలన: ఈ ఏటి బడ్జెట్‌లో కొంత మొత్తం కేటాయించే అవకాశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 15

విజయవాడలో ప్రభుత్వ నూతన ఆస్పత్రి భవనాలకు రు. 43 లక్షల 30 వేలు ఖర్చు కాగల పథకాలు ప్రభుత్వానికి అందినవి ప్రభుత్వ భవనాల ప్రధాన ఇంజనీరు కార్యాలయంలో ఇవి పరిశీలనలో ఉన్నవి.

విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రి భవనాలకు 1965—66 బడ్జెట్‌లో లాంచనంగా కొంత మొత్తం కేటాయించ ప్రభుత్వం నిశ్చయించినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తోంది. కొత్త ఆస్పత్రి భవనాలు 200 మంది రోగులకు పడకల ఏర్పాటుచేసేవిగా ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వం కొత్తఆస్పత్రి కోసం గుణదలదగ్గర సేకరించిన 99 ఎకరాల స్థలంలో కొంతమేర, ఉద్యోగుల ఫీజు పథకంక్రింద ఆస్పత్రి భవనాలు రు. 16 లక్షలతో నిర్మించబడుతున్నవి. ఈ భవనాలు 1966 మే మాసం నాటికి పూర్తికాగలవు.

విజయవాడలో ఇప్పుడు ప్రభుత్వ ఆస్పత్రి ఉన్న స్థలంలోనే 100 పడకలకు అనుగుణంగా రు. 8వ్వర లక్షల ఖర్చుతో నూతన భవనాలు పూర్తి అయినవి. అక్కడే మరో 100 పడకలకు అనుగుణంగా మరికొన్ని భవనాలు కట్టే ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉన్నాయి.

విజయవాడలో కొత్త ఆస్పత్రి భవనాలకు స్థలసేకరణ ప్రారంభించి నాలుగేండ్లు గడచినా, కొత్త ఆస్పత్రి భవనాల నిర్మాణం నత్తనడకగా ఉన్నందుకు, ప్రభుత్వం మందగమనంతో ఉన్నందుకు విజయవాడ ప్రజలు చాలా బాధపడుతున్నారు. ఈ కొత్త భవనాలకు ఏటా తగినంత మొత్తాలు ప్రభుత్వం కేటాయించినా, దినదినం పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఈ కొత్త భవనాలను రూపొందించడమేకాక, ఒక వైద్యకళాశాలను గూడా నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

రష్యా చైనాల మైత్రీ సంబంధాలు

పటిష్టం కావాలని కోరుతూ చౌ ఎన్‌లైకి కోసిగిన్ సందేశం

మాస్కో, ఫిబ్రవరి 15 : సోవియెట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్ చైనా, ఉత్తర కొరియా, ఉత్తర వియత్నాంల పర్యటనను ముగించుకొని స్వదేశానికి తిరిగివస్తూ చైనా ప్రధాని చౌ ఎన్ లైకి ఒక శుభాకాంక్ష సందేశాన్ని పంపారని టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

సోషలిజం స్థాపనలో విజయవంతం కావాలని, తమ దేశాల మధ్య మైత్రి సహకారాలు పెంపొంది సంక్షేమం కాగలవని ఆశిస్తున్నామని శ్రీ కోసిగిన్ తమ సందేశంలో పేర్కొన్నారని.

—:o:—

కాకినాడలోకూడా గోల

కాకినాడలో కూడా పాఠశాలల, కళాశాలల విద్యార్థులు నేడు తరగతులకు హాజరు కాలేదు. ఊరేగింపు జరిపి, హిందీని బహిష్కరించాలంటూ వారు నినాదాలు చేశారు.

కలకత్తాలో ట్రామ్ సర్వీసు బంద్

కలకత్తా, ఫిబ్రవరి 15 : ట్రామ్‌కార్ల డ్రైవర్లు, కండక్టర్లు సమ్మె చేయడంతో నేడు కలకత్తా నగరంలోను, హౌరాలోను ట్రామ్‌కార్లు తిరగడం లేదు.

ఒక కండక్టర్‌ను ప్రవర్తన బాగా లేదన్న అభియోగంపై ఉద్యోగం నుంచి తీసివేసినందుకు నిరసనగా ట్రాములను నడపడానికి డ్రైవర్లు కండక్టర్లు నిరాకరించారు.

ఇదే కారణంపై దక్షిణ కలకత్తాలోని ట్రామ్ సర్వీసు కూడా గత రాత్రి నుంచి మూడు రోజులపాటు నిలిపివేయ బడింది.

కలకత్తా ట్రామ్‌వేస్ కంపెనీ ఏజంట్ శ్రీ ఆర్. డబ్ల్యు. ట్రస్-ల్ విలేఖరులతో మాట్లాడుతూ పనిలో నుంచి తీసివేయబడిన కండక్టర్ సమ్ము విషయంలో తరచుగా కొన్ని తప్పులు చేస్తున్నారని, తాము పలుసార్లు హెచ్చరించామని చెప్పారు.

సమ్మెలో దాదాపు నాలుగు వేల మంది కండక్టర్లు డ్రైవర్లు పాల్గొంటున్నారు.

"మాస్కో ఒడంబడికను అన్ని దేశాలూ గౌరవించాలి"

భారత్ - ఫిన్‌లెండ్ అధ్యక్షుల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

అణ్వస్త్ర నిషేధంపై మాస్కోలో కుదిరిన ఒడంబడికను ప్రపంచంలో అన్ని రాజ్యాలూ పూర్తిగా బలపర్చగలవని రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఫిన్‌లెండ్ అధ్యక్షుడు కెక్కొనెన్ అశాభావం వెలిబుచ్చారు.

రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతితో జరిపిన చర్చల అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో, మాస్కో ఒడంబడిక క్రమేపీ ప్రపంచంలో సంపూర్ణ అణ్వస్త్ర నిషేధానికి దారితీయగలదని వారు పేర్కొన్నారు.

"అణ్వస్త్ర నిషేధం, ఆయుధ విసర్జన రెండూ అతిముఖ్య విషయాలు. మానవాళి మనుగడకే ప్రమాదం కలిగిస్తున్న అణ్వస్త్రాలు నిషేధించటం అత్యంత ముఖ్యమని మా అభిప్రాయం" అని ఆ ప్రకటనలో వారు పేర్కొన్నారు.

ఫిన్లెండు సంబంధించవలసినంత శ్రీ కెక్కొనెన్ అందజేసిన అహ్వానాన్ని రాష్ట్రపతి అంగీకరించారు.

వరిపు నిరోధక నిపుణుల సంఘ ముయొక్క పర్యటన కార్యక్రమము

గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలలో వరదలను ముంపులను అదుపులో నుంచుటకై సమగ్ర ప్రణాళిక ద్వారా తగుమైన సలహాల నివ్వటకై భారత ప్రభుత్వ జలవిద్యుచ్ఛక్తి, నీటి పారుదల మంత్రిత్వశాఖచే నియమింపబడిన నివుణుల సంఘము, గోదావరి తూర్పు మరియు మధ్యడెల్టా ప్రాంతములను ఫిబ్రవరి 15 నుండి 19 వరకు తనిఖీ చేయుటకై మరల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమునకు విచ్చేయుచున్నారు.

వారి ఎర్యటన కార్యక్రమము

15-2-65 సోమవారము	గన్నవరం విమానాశ్రయము ఏలూరుకు ప్రయాణము	రాక 12—00 గంటలు	(బ. సి. 127) (కారులో)
	ఏలూరు మధ్యాహ్న భోజనం ఏలూరు		
	ఏలూరు నుండి ప్రయాణం ధవళేశ్వరం & టి	పోక 14—30 గంటలు	(కారులో)
		రాక 17—00 గంటలు	
	ధవళేశ్వరం	పోక 17—30 గంటలు	(కారులో)
	కాకినాడ సామర్లకోట మీదుగా రాత్రికి కాకినాడ మకాం	రాక 19—00 గంటలు	
16-2-65 మంగళవారము	గోదావరి తూర్పుడెల్టా ప్రాంతపు రైతుల నుండి వినతులు అందుకొనుట		
	తనికీకి ప్రయాణము	పోక 10—00 గంటలు	
	బిక్కవోలు డ్రెయిన్ తనికీ : కాకినాడకు మరల రాక మధ్యాహ్న భోజనం కాకినాడలో	13—00 గంటలు	
	కాకినాడ నుండి ప్రయాణం దారిలో తుల్యభాగా డ్రెయిన్ చేకి డ్రెయిన్ తనికీ, కోటిపల్లి	పోక 14—30 గంటలు	(కారులో)
		రాక 17—00 గంటలు	
	కోటిపల్లిలో టీ		
	కోటిపల్లి నుండి ప్రయాణం అమలాపురం (కారు ప్రయాణం రాత్రి భోజనం)	పోక 17—30 గంటలు	
		రాక 18—30 గంటలు	(గౌతమి—గోదావరి బోటుటలో సహా)
	రాత్రికి అమలాపురం మకాము		
17-2-65 బుధవారము	గోదావరి మధ్యడెల్టా ప్రాంత రైతుల నుండి విన్నపములు అందుకొనుట		
	తనికీకి బయలుదేరుట	పోక 10—00 గంటలు	(కారులో)
	అమలాపురం మరియు కొత్తపేట డ్రెయినులు వగైరాలు తనికీ		
	అమలాపురంలో మధ్యాహ్న భోజనం	13—00 గంటలు	
	అమలాపురంనుండి ప్రయాణం పలివెల, గోకల మరియు మధ్యడెల్టా ప్రాంతములోని ఇతర డ్రెయినుల తనికీ	పోక 14—30 గంటలు	(కారులో)
	రాజోలుకి వంతెనవద్ద టీ	రాక 17—00 గంటలు	
	రాజోలువంతెననుండి ప్రయాణం	పోక 17—30 గంటలు	
	ధవళేశ్వరం	రాక 19—00 గంటలు	గోదావరిదాటు టతో సహా
	ధవళేశ్వరములో రాత్రి భోజనం		
18-2-65 గురువారము	ధవళేశ్వరములో మకాము పంచవిధములు		
19-2-65 శుక్రవారము	రాజమండ్రి నుండి ప్రయాణం	పోక 00—40 గంటలు	(హౌరా మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌లో)
	విజయవాడ	రాక 05—20 గంటలు	
	విజయవాడ నుండి	08—00 గంటలు	(కారులో)
	మూర్తి హోటలో మధ్యాహ్న భోజనం	13—00 గంటలు	
	హైదరాబాద్	రాక 16—30 గంటలు	
	హైదరాబాద్ నుండి	పోక 20—05 గంటలు	(బ. సి. 404)
	ఢిల్లీ	రాక 23—15 గంటలు	

పై కార్యక్రమము తాత్కాలికమె నది. మార్పులు చెందే అవకాశము గలదు.

సెంట్రల్ ఎక్సైజ్ ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీసు, విజయవాడ-2

విజయవాడ, సెంట్రల్ ఎక్సైజ్ డివిజన్ పివెంటివ్ స్టాఫ్‌వారు 12 1-65 తేదీ స్థానిక రైల్వేస్టేషన్ పార్శిల్ ఆఫీసులో అనుమానాస్పదమైన డిటోనేటింగ్ వాణ వంగములు 2 ప్యాకేజీలు - వేబిల్లు నెం 9042 ద్వారా కన్‌సైనర్ - ఈస్టర్న్ సప్లయి బెల్, కలకత్తావారినుండి కన్‌సైనీ సెల్ - జయవాడవారికి చేరవలసి వానిని స్వాధీనపరుచుకొని యున్నారు. ఓనర్/ఓనర్స్ వ్రాతమూలముగా గాని లేక స్వయముగా గాని అసిస్టెంట్ కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, బందర్‌రోడ్, విజయవాడ-2 వారికి లిఖితపూర్వకముగా 7 దినములోగా సంతృప్తికరమైన సమాధానము నోటీసుకు బదులు తెలుపకున్నచో దవైనది

DA - 29 (276 /64

ప్రకటన

వెలుగోడు గ్రామ పంచాయతీ (కర్నూలు జిల్లా)

1965—66వ సంవత్సరమునకు, పంచాయతీ వారిపుపంత, బస్సుస్టాండు, జంతువధ శాలల యందు రుసుములు వసూలు చేసుకొను హక్కును 27—2—65 తేదీ మధ్యాహ్నము 2 గంటల నుండి, మరియు 1964—65 యందు, ఈ పంచాయతీచే తయారు చేయబడిన కంపోష్టు దిబ్బలను 16—3—1965 ఉదయము 9 గంటల నుండి, వెలుగోడు గ్రామపంచాయతీ కార్యాలయము నందు, కార్య నిర్వాహకోద్యోగి గారిచే బహిరంగముగా వేలము చేయబడును.

అదియును గాక 20—3—65వ తేదీ సాయంత్రము 4 గంటల వరకు, ఈ దిగువ కనుపరిచిన అయిటములకు విడివిడిగా సీలువేయబడిన టెండర్లు తీసుకొనబడును. అదే దినము 4—30 గంటలకు టెండర్లు పరిశీలింప బడును.

1. 1965—66వ సంవత్సరమునకు, పంచాయతీ వీధి లైటింగుకు తెల్ల కిరసనాయిలు సప్లయి చేయుట.
2. 1965—66వ సంవత్సరమునకు వీధి లైటింగునకు 400 సి. పి. పెట్రోమాక్సు లైట్లు, పంచాయతీచే ఇవ్వబడు నూనెతో వెలిగించి సప్లయి చేయుట లేక కిరోసిన్ కూడ కంట్రాక్టరే, భరించి, వెలిగించి 400 సి. పి. పెట్రోమాక్సు లైట్లు సప్లయి చేయుట.
3. 1965—66వ సంవత్సరమునకు కావలసిన "స్వీపరి సామానులు" సప్లయి చేయుట.
4. ఈ పంచాయతీ యందలి కసువు బండి, మైలబండ్లు తోలుకొను నిమిత్తము, రెండు దున్నపోతులు గాని లేక రెండు ఎద్దులను గాని 1965—66వ సంవత్సరమునకు బాడుగకు సప్లయి చేయుట.

షరా : వేలము షరతులు, టెండరు షరతులు షరతులు ఆఫీసువని చేయు సమయము నందు తెలుసుకొనవచ్చును. సంత మార్కెట్టు, బస్సుస్టాండు, జంతువధ శాలల వేలములందు పాల్గొనువారు, గ్రామాధికారుల నుండి ఆస్తి సర్టిఫికేటును పొంది పోవలసి వరుచ వలయును.

వెలుగోడు 8—2—65 } (సం) ఎం. పి.ఓ బులరెడ్డి. కార్య నిర్వాహకోద్యోగి.

సైన్యంలో షార్ట్ సర్వీస్ రెగ్యులర్ కమీషన్స్

రెగులర్ సైన్యంలో సాధారణ పౌరులకు, తాత్కాలిక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులతోసహా, విద్యా సంస్థలతో సంబంధించిన ఎన్. సి. సి. కమీషన్డ్‌గల ఉపాధ్యాయులకు రెగ్యులర్ ఒరిటోరియల్ సైన్యంలో పనిచేస్తున్నవారికి (ఒరిటోరియల్ సైన్యంలోని ఆఫీసర్లతో సహా) పోకా, వాయుదళాలో ఐదు సంవత్సరాల కాలంనుండి పని చేస్తున్నవారికి షార్ట్ సర్వీస్ కమీషన్ ఇవ్వబడుతుంది. అర్హులు, అన్నివిధాలా తగినవారు అని నిర్ణయింపబడిన వారికి షార్ట్ సర్వీస్ రెగ్యులర్ కమీషన్ చివరి సంవత్సరంలో శాశ్వత రెగ్యులర్ కమీషన్ ఇవ్వబడవచ్చును. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ/పబ్లిక్ ప్రభుత్వ సంస్థలలో/ప్రజారంగ నిర్వహణలో ఉద్యోగులయినవారు గరిష్టపు వేతనాలకు అరులుకారు. అభ్యర్థులు వివాహితులయినా, అవివాహితులు అయినా కావచ్చు.

వయోపరిమితి :

అభ్యర్థులు 2 జూన్, 1940కి ముందుగా 1జూన్ 1946కి తరువాత పుట్టినవారు కాకూడదు.

కనీస విద్యార్హతలు :

ఇంటర్‌మీడియెట్ లేదా దానికి సమానమైన విద్యార్హత ఇంటర్‌మీడియట్ పరీక్షకు కూర్చొన్నవారుగాని, కూర్చోదలచుకున్నవారుగాని 31 మే, 1965 వరకు ఆ పరీక్ష పాసయినట్లు సర్టిఫికేటు లేగల పక్షంలో అట్టి అభ్యర్థుల దరఖాస్తులు కూడ స్వీకరింపబడును.

ఎన్నిక :

భారతదేశంలో నివసిస్తున్న అర్హులయిన అభ్యర్థులు సబ్—ఏరియా/బ్రిగేడ్ హెడ్ క్వార్టర్స్‌లో తొలి దశగా ఇంటర్వ్యూ చేయబడుతారు. విదేశాలలో నివసిస్తున్నవారు అక్కడి భారత మిషన్స్/పోస్ట్‌ద్వారా తొలిదశఇంటర్వ్యూ చేయబడతారు. రికమెండు చేయబడినవారు తరువాత సర్వీసెస్ సెలక్షన్ బోర్డుచేత ఇంటర్వ్యూ చేయబడుతారు. సర్వీసెస్ సెలక్షన్ బోర్డుచేత రికమెండ్ చేయబడినవారు వైద్య పరీక్షలో అర్హులుగా నిర్ణయింపబడితే ఖచ్చితముగా యోగ్యతాక్రమంలో, మద్రాసు ఆఫీసర్స్ ట్రయినింగ్ స్కూలులో జూన్, 1965 నుండి ఆరంభం కానున్న షార్ట్ సర్వీసెస్ రెగ్యులర్ కమీషన్‌లో ప్రవేశం కొరకు లభించగల ఖాళీల సంఖ్యనుబట్టి ఎన్నికచేయబడుతారు. ప్రీ—కమీషన్ ట్రెయినింగ్ కాల వ్యవధి ఇంచుమించుగా 9 నెలలు. సూచనలు, వివరమైన నియమాలు, నిబంధనలతోపాటు దరఖాస్తు ఫారాలు ఉచితముగా మీకు దగ్గరలోగల రిక్రూటింగ్ ఆఫీసు/సబ్—ఏరియా/బ్రిగేడ్/ఏరియా హెడ్ క్వార్టర్స్, National Cadet Corps Directorate లేదా Army Head Quarters. Adjutant General s Branch, Rtg 6 (SP) e) : DHQ PO, New Delhi-11 నుండి పొందవచ్చును. దరఖాస్తు ఫారములు కావలసినవారు తమ చిరునామాగల 23 సె. మీ X 10 సె. మీ. సైజుగల కవరు జతపరచి పంపాలి.

దరఖాస్తులు స్వీకరించడానికి ఆఖరు తేదీ :

పూర్తిగా నింపబడిన దరఖాస్తులు దగ్గరలోగల సబ్ ఏరియా—బ్రిగేడ్/హెడ్‌క్వార్టర్స్‌కు 15 మార్చి 1965 వరకు చేరాలి. ఆలస్యంగా వచ్చే దరఖాస్తులు అంగీకరింపబడవు.

విదేశాలో నివసిస్తున్న అభ్యర్థులుకూడా తమ దరఖాస్తులు విదేశాల్లోని ఇండియన్ మిషన్స్/పోస్ట్‌లో 15 మార్చి 1965 వరకు చేరేలా పంపించాలి.

భారత రక్షణలో సేవ చేయండి

DA 64-630

కృష్ణాజిల్లాలో ఉన్నత విద్యకు రహదార్లకు హెచ్చు వ్యయం

1965-66 జిల్లాపరిషత్తు బడ్జెట్టు వివరాలు

(స్వకీయ విలేఖరి)

బందరు, ఫిబ్రవరి 15 : కృష్ణాజిల్లా పరిషత్తు 1965—66 బడ్జెట్టులో జిల్లాలో రహదార్ల నిర్మాణానికి నిర్వహణకు 40 లక్షలు, ఉన్నత విద్యకు 67 లక్షలు కేటాయించారు.

విద్యార్థుల స్కాలరుషిప్పులకు రు. 9 లక్షలు, మైనర్ ఇరిగేషన్‌కు రు. 11 లక్షలు, స్వర్ణకారుల పునరావాసాలకు రు 1 లక్ష, హరిజనుల నివాస స్థలాలకు రు. 1 లక్ష, ఉన్నత పాఠశాలల ఫర్నేచరుకు రు. 3 లక్షలు, సైన్సు పరికరాలకు రు. 3 లక్షలు, మరిచినీటి సరఫరా పథకాలకు రు. 2,50,000 ప్రత్యేకించారు.

పరిషత్తు కార్యదర్శి శ్రీ జి. నారయ్య నేటి సాయంత్రం జరిగిన కృష్ణాజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో, 1964—65 సవరించబడిన బడ్జెట్టును, 1965—66 బడ్జెట్ అంచనాలను సమర్పించారు. శ్రీమాన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

1965—66 బడ్జెట్టులోని కొన్ని వివరాలు ఇవి: సాధారణ కాతా (జనరల్ అకౌంట్స్) రు. 22,06830లు ప్రారంభ నిలవతో ప్రారంభింపబడుతుంది. ప్రాథమిక విద్య :— 3,52,950 రూ, దర్మాదాయ కాతా :— రు. 8,790, సాంఘిక సంక్షేమ కాతా :— రు. 3.48420 లు, మొత్తం రు. 29,16,990.

పెట్టుబడుల కాతా: ప్రాథమిక విద్య ప్రారంభ నిలవ : రు. 344800లు, రైల్వే కాతా : రు. 71,100 లు, ధరావతులు : రు 731,730 లు, కన్సర్వన్సీ : రు 4690, ప్లానింగ్ : రు 5190లు.

సాధారణ లెక్కల్లో రాబడులు :—భూమి రిజిస్ట్రేషన్ వగైరా: రు.12,63,800, ప్రభుత్వ గ్రాంటులు : రు 2,45,170, రహదారులు : రు 14,60,000, వరదలవలన పాడైన రహదారులు, ఇతరములు : 9,86,300, ప్రాథమికేతర విద్య : రు. 46,13,690, ప్రజారోగ్యం: రు. 110,850, ప్రతిఫల పాసన వ్యాపారం: రు. 84,460, రైల్వే విధిపై వడ్డీ: రు.21,550 మొత్తంరు.87,98,690లు. ఇతర కాతాలకు బదిలీచేసే మొత్తాలు: రు. 14, 87, 250 లు పోగా, రు. 73,11,440 లు, ప్రాథమిక విద్య సాధారణ జమలు: రు. 8150; సాంఘిక సంక్షేమ కాతా, సాధారణ జమలు రు. 23, 43, 740. మొత్తం. రు 96,63,330 లు. ప్రారంభ నిలవ: రు. 29, 16, 990 తో చేర్చి: రు. 125,80,320 లుగా చూపబడింది.

పెట్టుబడుల కాతా రాబడులు :— రహదారులు : రు. 4,57,250, ప్రాథమికేతర విద్య : రు 6,50, 00లు, సాధారణ కాతానుండిబదిలీచేసినసొమ్ము రు.14,87250 ధరావతుల కాతా: రు. 22,34, 000 ప్లానింగ్ : రు 27,42,210లు, ప్రారంభ నిలవ : రు. 4,67,910 మొత్తం రు. 80,38,620లు.

సాధారణఖర్చుల కాతా: సిబ్బంది ఖర్చులు: రు. 3,58,980, రహదారుల సిబ్బంది, వరద దెబ్బతిన్నరోడ్లు మరమ్మతులకు రు.27,81,180, ప్రాథమిక ఇతర విద్య: రు.55, 70, 970, ప్రజారోగ్యం: రు.1,66,830, ప్రతిఫలమిచ్చు వ్యాపారం: రు.19800, ప్రాథమికవిద్య సదారతు, సాంఘిక సంక్షేమం : రు. 23,43,740. మొత్తం రు. 1,12,61,500 లు.

పెట్టుబడుల కాతా ఖర్చులు : సిబ్బంది నిర్వాహణ భవనాలు: రు. 40,500, రహదారులు : రు. 12,71,000, ప్రాథమికేతర విద్య : రు. 11,67,500 లు, ప్రతిఫల పాసన వ్యాపారం : రు. 1,15,500, పారావతుల అడ్వాన్సులు: రు 22,34,000, ప్లానింగ్ కాతా : రు. 27,42,210లు, మొత్తం రు 75,70,710లు.

సాలు చివర నిలవలు (జనరల్1) రు. 6,00,510, ప్రాథమిక విద్య: రు.16300 రైల్వే:రు.71,100 ధరావతులు: రు. 7,31,730, దర్మాదాయకాతా రు.8790, కన్సర్వన్సీ: రు. 4690, ప్లానింగ్: రు. 5,190, సాంఘిక సంక్షేమం: రు. 348,420, మొత్తం రు. 17,86,730లు.

కొన్ని ముఖ్య విషయాలు

1965—66 సం. అసలు బడ్జెటులో రు. 15,98,170లలోటు ఉన్నది. రెండు సార్లు శాతం వర్కింగ్ నిలవతో కలిపి మొత్తం లోటు రు. 16,49,260 లు, అయినప్పటికి ప్రాథమికేతర విద్య (ఉన్నత విద్య) కాతాకు రాబడులకు మించి రు. 9,57,280లు ఖర్చు చూపబడి, తరువాత తిరిగి ఖర్చినట్లుగా అడ్వాన్సు చేయబడినది.

జనరల్ అడ్వాన్సు నిర్వాహణ సిబ్బందిలో ఒక సూపరింటెండెంట్, ఒక పెద తరగతి గుమస్తా, ఇరువురు చిన్నతరగతి గుమస్తాల ఉద్యోగాలను అదనంగా ఏర్పాటుచేస్తారు.

క్రింది సంస్థలకు విరాళాలు కేటాయించారు : హోమియోపతి కళాశాలలకు రు. 15,000, జిల్లా క్రీడల సంఘం రు. 1000, రాష్ట్రపంచాయితీ ఛాంబర్ రు. 500, ఇంటరు—స్కూల్ స్పోర్టుకు రు. 100 లు, కేటాయించారు.

క్రింది ఉన్నత పాఠశాలల్లో అదనపు తరగతులు ప్రారంభిస్తారు : జగ్గయ్యపేట, (బాలికలు), కోలవెన్ను, కొత్తనిమ్మకూరు, గాంధ్రాయి, మంగళాపురం, ముప్పళ్ల, నిడమానూరు, పెనుగోలను పాఠశాలల్లో 11వ తరగతి, అర్తమూరు, భావదేవరపల్లి, భీమవరం, చినగొల్లపాలెం, ఈదర, కలపపాముల, కోరుకొల్లు, పుల్లేల, గొల్లనపల్లి పాఠశాలల్లో 10వ తరగతి, గాడేపల్లి, చానుబండ, జజ్జూరు, మొగులూరు, ముండ్లపాడు, రెడ్డిగూడెం, పెద్దవరం, రమణక్కపేట పాఠశాలల్లో 9వ తరగతి, అదనంగా ప్రారంభింపబడుతాయి.

ప్రజారోగ్యం : కోతలకామందు, ఊడ్పుల కాలములోను, ప్రజారోగ్యం కాపాడేందుకు ఏడు గురు కలరా నివారణ ఇన్‌స్పెక్టర్లను నియమించేందుకు సొమ్ము కేటాయించారు. అవనిగడ్డ మలేరియా నిరోధక పథకమునకు జిల్లా పరిషత్‌నుండి రు. 18,070లు కేటాయింపు చేశారు. నీడనిచ్చు చెట్లు నాటి పెంచుటకు రు. 7,800 లు చూపారు.

పెట్టుబడి ఖర్చులలో : ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు పోను, పరిషత్ ఆఫీసుకు సైకిల్ ఆఫీసు వర్షిచరుకు రు. 4,500, పరిషత్ సమావేశాల భవనం సైఅంతస్తు ప్రవారీ గోడకు రు. 30,000, 2 పవరు డ్రిల్లింగ్ సెట్లు, 4 రోడ్డు రోలర్లకు రు. 65,000, ఉన్నత పాఠశాలల్లో ఫర్నీచరుకు 3,00,000 సైన్సు పరికరాలకు రు. 3,000,00, మ్యాపులు మొదలైన వాటికి రు. 65,000 విజయవాడలోని పరిషత్ సిబ్బంది భవనములకు మరుగుదొడ్లు, ఆఫీసు గదులు, నివాస గృహాల నిర్మాణాలకు రు. 1,15,500 లు,

ప్లానింగ్ కాతాలో మంచినీటి సరఫరా పథకానికి రు. 2,50,000 లు, మైనరు ఇరిగేషన్ పథకములు (ప్లాను—నాన్ ప్లాను) రు. 11,000,00 లు, స్వర్ణకారుల పునరావాసాలకు రు. 100,000 (లక్షలు), కేటాయించారు.

సాంఘిక సంక్షేమం కింద మెట్రిక్‌లో చదివే విద్యార్థుల స్కాలరుషిప్పులకు రు. 3,24,000, స్టేటు స్కాలరు షిప్పులకు రు. 6,00,000, హరిజనులకు ఇండ్ల స్థలాల ఏర్పాటుకు రు. 100,000లు, కేటాయింపు చేసారు.

బందరులోని విద్యార్థుల వసతి గృహాన్ని రెండుగా— ఒకటి కళాశాల, రెండవది ఉన్నత పాఠశాల విద్యార్థులకు విభజించుటమేగాక, అవనిగడ్డలో కొత్తగా విద్యార్థులకు హాస్టలు ఏర్పాట్లు, గంగూరు, వక్కలంగడ్డ, బొమ్ములూరు గ్రామాలలోని హరిజనులకు ఇండ్ల స్థలాలు ఏర్పాటు నిమిత్తం కొనుగోలు సొమ్ము కేటాయించబడినది.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఫిబ్రవరి 15 "కె. జయప్రకాశ్‌రావు అండ్ కంపెనీ" ఉస్మాన్ గంజి, హైదరాబాదు.

1. తెల్లజొన్నలు	80-83
2. పసుపు జొన్నలు	60-62
3. పచ్చ జొన్నలు	58-60
4. పసుపు	140-175
5. కందులు	88-90
6. ఎర్రకందులు (చిన్నవి)	80 83
7. పెసలు	80 90
8. మినుములు	65-70
9. లంకెలు	
10 శనగలు	120 00
11. ఉలవలు	48-50
12 బెల్లము	47-51
13. మిర్చి	140-187
14 చింతపండు	100 130
15 ఉల్లిగడ్డ	10 14
16 గోధుమలు	
17. ఎర్రగోధుమలు	130-
18 మక్కగోధుమలు	1.9-
19. కుసుమలు	70-76
20. నువ్వులు	140-185
21. ఇలాతి పలుకు చిన్నది	98-102
22. ఇలాతి పప్పు పెద్ది	130-135
23. ఆముదాలు	79-81
24. పత్తి గింజలు	57-58
25 మంచినూనె	
26 పెద కందిపప్పు	122-123
27. చిన్న కందిపప్పు	112-113
28 మినపపప్పు	88-90
29: పెసరపప్పు	124-125
30. శనగపప్పు	
31. సిరిశనగపప్పు	110-115
32. లంక పప్పు	
33 ధనియాలు	130 137
34. ఇలాతికాయ	90-95

వెండి మార్కెట్

హైదరాబాద్, ఫిబ్రవరి 15 సముద్రాల రామచంద్రయ్య, వెండి బంగారం వర్తకులు, సిటీ యూంబర్ బజార్, హైదరాబాదు, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలో గ్రాము రు. 278
2. వెండి 10 గ్రాములు రు. 2-80

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఫిబ్రవరి 15 : వెండి కిలోగ్రాం రు. 284.00 వెండి చిల్లరధర (10 గ్రాములు) రు. 2.87 స్థానిక (దాదాపు) వెండి (12 కి. గ్రా.) రు. 232.00 చిల్లర ధర

వేరుశనగ నూనె

మద్రాసు గడ్డింగవద్ద చిల్లరగా 100 కిలోగ్రాముల రెకి రు. 232.00

వేరుశనగకాయలు

80 కిలోగ్రాం

లోడ్డు	
సుపీరియర్	
కోడైనటాణి	రు. 98.00

ఆముదం

(100 కిలోగ్రాం)

తిరువత్తూరు	రు. 205.00

గొబ్బరినూనె

కిలన్ కుం. యస్.	రు. 55.50
ఆర్గోస్	రు. 55 00
రాజా	రు. 55.00

వేరుశెనగ పిండి

(-) 72 కిలోగ్రాముల బస్తా రు. 35.50

ఆదోని మార్కెట్

వేరుశనగవిత్తు లు క్వింటాల్	రు 115-00
వెరుశనగనూనె క్వింటాల్	రు 216-00
వేరుశనగ పిట్టు ఎం.టన్ను	రు 461-00
అదన సేల్ టాక్సు 2% మిల్లు డెలివరి.	
వేరుశనగక్కాయలు 40 కిలోగ్రాములు	34-60
వేరుశనగ పిట్టు ఎం. టన్ను మార్చి వాయిదా	465-00

* * క్రీడారంగం * *

పశ్చిమగోదావరిజిల్లా రెవిన్యూ శాఖ వార్షిక క్రీడోత్సవాలు

కలెక్టరేట్ జట్టుకు ఛాంపియన్ షిప్

ఏలూరు, ఫిబ్రవరి 15 : పోలీసు మైదానంలో ఫిబ్రవరి 12వ తేదీన జరిగిన జిల్లా రెవిన్యూశాఖ వార్షిక వ్యాయామ, క్రీడల పోటీలలో, జిల్లా కలెక్టరు కార్యాలయం జట్టు ఛాంపియన్ షిప్పును గెల్చుకొన్నది.

ఈ సందర్భంలో నాటి సాయంకాలం జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. శివరామ్ అధ్యక్షతను జరిగిన సభలో కలెక్టరు సతీమణి శ్రీమతి విశాలాక్షీశివరామ్ విజేతలకు బహుమతి ప్రదానంచేశారు. కలెక్టరు సహాయాధికారి శ్రీ పి. రాజగోపాలరావు వందన సమర్పణ చేశారు.

ఈ క్రింద తెలుపబడిన డివిజన్ల జట్లు, వ్యక్తులు ఆయా పోటీలలో గెలుపొందారు

టెన్నిస్ డబుల్స్ : 1 నరసాపురం, 2 కలెక్టరేట్, టెన్నిస్ సింగిల్స్ : 1 నరసాపురం, 2 కొవ్వూరు, రింగ్ టెన్నిస్ డబుల్స్: 1. కొవ్వూరు, 2. ఏలూరు, రింగ్ టెన్నిస్ సింగిల్స్ 1.కొవ్వూరు, 2. నరసాపురం, కారమ్స్ డబుల్స్ 1. ఏలూరు, 2. నరసాపురం, కేరమ్స్ సింగిల్స్: 1. ఏలూరు, 2. కలెక్టరేటు, చదరంగం : 1. కలెక్టరేటు, 2. నరసాపురం, తాడు లాగుట: 1. నరసాపురం, 2. ఏలూరు. బ్యాడ్‌మింటన్ : 1. నరసాపురం, 2. కొవ్వూరు, చెడుగుడు : 1. ఏలూరు, 2 కలెక్టరేట్, వాలీబాల్ : 1. నరసాపురం, 2. ఏలూరు, రింగ్ టెన్నిస్ డబుల్స్ ((స్త్రీలు)-1. కొవ్వూరు 2. కలెక్టరేటు, రింగ్ టెన్నిస్ సింగిల్స్ ((స్త్రీలు) 1. కొవ్వూరు, 2. కలెక్టరేటు.

100 గజముల పరుగు 1 ఎం. సాంబశివరావు. 2. జి. టి. ప్రకాశరావు, సైకిలు నెమ్మదిదిగా త్రొక్కుట 1. కె.వి. సత్యనారాయణ, 2. కింగ్స్‌బర్గ్, అరమైలు పరుగు (బంట్రోతులకు) 1. కె. నాగేశ్వరరావు, 2. బి. సత్యనారాయణ. వేగంగా నడుచుట 1. వి. భానుమూర్తి, 2. ఎస్. పోతురాజు,

పరుగు పందెం : 1. కె. సింహాచలరాజు, 2. ఎం. భానుమూర్తి. గ్రుడ్డివారిపందెం (బంట్రోతులకు) ఎ. కొండలరావు, 2. హనుమంతరావు, గోనె సంచిలో పరుగు : 1. ఆర్. ధర్మరావు, 2. జి. సూర్యనారాయణరాజు, బంగాలాదుంప పందెం : (బాలురకు) 1. ఎస్. విజయేంద్రకుమార్, 2. వి. నాగేశ్వరరావు, విచిత్ర వేషకులు : పి. సోమరాజు, 2. జి. భగవన్నారాయన్, లాంగ్ జంప్ : 1. కె. వి. సత్యనారాయణ, 2. జి. సూర్యనారాయణరాజు, హైజంప్ 1. ఇ. పి. సత్యనారాయణరెడ్డి, 2. ఎం. సాంబశివరావు. గుండు విసురుట : 1. కె. సత్యనారాయణమూర్తి, 2. కె. సుందరరావు, పలక విసురుట : 1. ఎం. శేషగిరిరావు, 2. కె. సత్యనారాయణమూర్తి. బల్లెం విసరుట 1. కె. సత్యనారాయణమూర్తి 2. ఆర్. రామారావు.

(స్వ.వి.)

రోవర్స్ కప్ ఫుట్‌బాల్ పోటీలు

ఫైనల్స్ డ్రా

బొంబాయి, ఫిబ్రవరి 15 : రోవర్స్ కప్ ఫుట్‌బాల్ ఫైనల్స్ పోటీలు నిన్న ఇక్కడ డ్రాతో ముగిశాయి. బి. ఎస్. రైల్వే, మోహన్ బగన్ జట్లు చెరి ఒక గోలును సాధించాయి. ఈ రెండింటి మధ్య తిరిగి నేడు ఆట ఉంటుంది.

రైల్వే జట్టులోని అప్పలరాజు ఆట ప్రారంభమైన 15 వ నిముషంలోనే చాక చక్యంగాగోలు చేశాడు. ఆట ఇక రెండు నిముషాలకు ముగియనున్నదనగా మోహన్‌బగన్ గోలు చేసింది.

పశ్చిమమండలం జట్టుచే 555 పరుగులు

బొంబాయి, ఫిబ్రవరి 15 : దులీప్ ట్రోఫీ క్రికెట్ ఫైనల్స్‌లో పశ్చిమ మండలం జట్టు నిన్న తన మొదటి ఇన్నింగ్సులో 555 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగు ప్రారంభించిన కేంద్రమండలం జట్టును మొదటి ఇన్నింగ్సులో 135 పరుగులకే అవుటు చేసింది.

కేంద్రమండలం జట్టు నిన్న రెండవ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి ఆటముగిసే సమయానికి ఒక వికెట్ నష్టానికి 43 పరుగులు తీసింది.

కేంద్రమండలం పశ్చిమ మండలం చేతిలో ఇన్నింగ్స్ ఓటమిని తప్పించుకొనాలంటే ఇంకా 420 పరుగుల చేయవలసి ఉన్నది.

కేంద్రమండలం జట్టు స్కోరు వివరాలు: మొదటి ఇన్నింగ్స్ : సూర్యవీర్‌సింగ్—35, పాదార్—3, దురాని—42, హనుమంత్‌సింగ్—0, మంజ్రేకర్—0, ఖోట్—11, శుక్లా—2, సుందరమ్—1 రాజ్ సింగ్—10, జోషి—28, సిద్దిక్—0, అదనపు పరుగులు. 3.

రెండవ ఇన్నింగ్స్— సూర్యవీర్‌సింగ్—5, పాదార్—(నాట్ ఔట్)24, దురాని (నాట్ ఔట్)—7, అదనపు పరుగులు—7, మొత్తం 43.

మంచిపుస్తకాలు

జీవిత రహస్యాలు - మీ దాంపత్యసుఖానికి అనేక కామసూత్రాలు — రూ 3-50
యువతి - స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు — రూ 3-50
సంతానము - గర్భనిరోధానికి 60 సహేతుక మార్గాలు — రూ 3 50
వీటిని ఖర్చులు చదివిన క్రింది చిరునామాకు వి పి బట్టలద్వారా పంపబడును
దేశీయసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

ఉచితము! ఉచితము!!

తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతి పొందిన 'డాగ్‌సాఫా' ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగా పోగొట్టుటలో 1925 సంవత్సరం నుండి ప్రఖ్యాతిపొందియున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చల తెలుపుదనం, ఆపైన కొన్నిరోజుల్లోనే పూర్తిగా బాగుచేయు శక్తిగలదు. ఉచితంగ ఒక పాకెట్ మంచి నమ్మబడును సకలసమాచారి మోహపోకండి

ASHOKA TREATMENT CENTRE
P. O. Katri Sarai (Gaya)

డాక్టర్ వృత్తి చేయండి!



విరామకాలంలో ఇంటిలో హాస్టల్ ట్యూషనీ ద్వారా హోమియోపతిలో మూడు గోల్డ్ మెడల్స్ M.D.H. M.Sc.,(Homoeo) Gold Medalist. గవర్నమెంటు రిజిష్టరు కాలేజిద్వారా పొంది పేరు, డబ్బు సంపాదించండి. ఉచితపాస్పెక్టస్ కొరకు వ్రాయండి.

INDAIN HOMOFOPATHIC COLLEGE (AP) P. B. 89. Jullundur City.

ప్రకటన

గుడివాడ డిస్ట్రిక్టు మునసబు మేజిస్ట్రేటు కోర్టులో

Crl. Mis. Petition No. 184 of 64

పిటిషనరు : పునుగొల్లు వెంకటేశ్వరరావు

రెస్పాండెంటు : పునుగొల్లు సూర్యనారాయణ, బీదుకూరు, భన్సవాడ తాలూకా, నిజామాబాదు జిల్లా.

పిటిషనరు రెస్పాండెంటుమీద పై నెంబరు పిటిషనులో గుడివాడ తాలూకా పెడపారుపూడి గ్రామములో వేంచేసియున్న శ

కార్మికులచే కర్మాగారాల యాజమాన్యం నిర్వహణ

ప్రభుత్వం కావలసిన సహాయాన్ని చేయగలదని కేరళ ఎన్నికల సభలో శ్రీ సంజీవయ్య ప్రకటన

త్రిచూర్, ఫిబ్రవరి 15—

కొన్ని కర్మాగారాలను నిర్వహించడానికి దేశంలోని కార్మికులు ముందుకువచ్చినట్లయితే, వారికి కావలసిన సహాయాన్ని అందజేయడానికి కేంద్ర మంత్రివర్గంలోని తన సహచరులను ఒప్పించగలనని కేంద్ర కార్మిక శాఖా మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్న ఇక్కడి తెలియజేశారు.

యుగోస్లావియాలో కార్మికులే విజయవంతంగా కర్మాగారాల యాజమాన్యాన్ని నిర్వహిస్తున్నారని, భారతదేశంలోని కార్మికులు సమైక్యంగా నిలిచిన పక్షంలో వారికికూడా సొంత కర్మాగారాలు ఏర్పడగలవని ఆయన తెల్పారు.

మనలూరు నియోజకవర్గంలోని పెరింగోటుకారలో జరిగిన బ్రహ్మాండమైన ఎన్నికల సభలో శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ, సోషలిజం విధానాన్ని మనం ఎన్నడో ఆమోదించామని, దానిని విడనాడే సమస్య లేదని చెప్పారు. కాని సోషలిజాన్ని సాధించాల్సిన విషయంపై వివిధ అభిప్రాయాలు, మార్గాలు ఉన్నాయని, శాంతియుత, ప్రజాస్వామ్య పద్ధతులద్వారా సోషలిజాన్ని సాధించాలని కాంగ్రెస్ వాంఛిస్తున్నదని అన్నారు.

ఎన్ని శాసనాలను రూపొందించినా, ఎన్ని పురోగామి విధానాలను అనుసరించినా కొలది మంది చేతులలో సంపద, భూమి కేంద్రీకరణ కొనసాగుతూనే ఉన్నదని, సంపదలోగల ప్రస్తుత వ్యత్యాసాలను తొలగించడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని, ఈలక్ష్యాన్ని సాధించడానికి ప్రజాస్వామ్య వ్యవస్థలో కొంతకాలం పడుతుందని ఆయన చెప్పారు.

ప్రభుత్వరంగంలో పెక్కు పరిశ్రమలను స్థాపిస్తున్నందుకు కొంతమంది విమర్శిస్తున్నారని, కాని నిజానికి భారీ పరిశ్రమలు ప్రభుత్వరంగం లేదా సహకార రంగంలో ఉన్నప్పుడే జాతీయ సంపదను ప్రజలందరికీ వ్యాయసమ్మతంగా పంచి ఇవ్వడానికి వీలవుతుందని ఆయన అన్నారు.

సహకార సంఘాలు సెలకోల్పే పరిశ్రమలకు అవసరమైన సహాయాలన్నింటినీ చేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నదని ఆయన ఈ సందర్భంలో ప్రకటించారు.

గురువాయూర్‌లో జరిగిన మరొక సభలో శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ, కమ్యూనిస్టులు, అతివాదులయినా, మితవాదులయినా విదేశాలతో పొత్తు ఉన్నందువల్ల వారికి ప్రభుత్వాన్ని అప్పగించకూడదని చెప్పారు.

చైనాను బాహాటంగా సమర్థిస్తున్న అతివాద కమ్యూనిస్టుపార్టీ దేశానికి అపాయకరమైనదని ఆయన అన్నారు.

అతివాద కమ్యూనిస్టు విడుదల

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : సికింద్రాబాద్ అతివాద కమ్యూనిస్టుపార్టీ వాయకులు శ్రీ సొంబమూర్తిని జైలునుంచి త్వరలో విడుదల చేయవచ్చని తెలుస్తోంది. విచారణలో ఉండగా శ్రీ సొంబమూర్తి ఇద్దరు కుమార్తెలను పోగొట్టుకున్నారు.

మూడవకుమార్తె కూడా జ్వరంతో ఆస్పత్రిలో ఉన్నది. ఈ విషయాన్ని పత్రికలవారు ముఖ్యమంత్రి దృష్టికి తేగా "నిజంగా ఇది చాలా శోచనీయ"మని అన్నారాయన. ప్రస్తుతంగల సూచనలను ఇట్టి చూస్తే శ్రీ సొంబమూర్తి విడుదల కాగల అవకాశాలున్నాయి.

సరకుల రవాణాలో రైల్వేల పురోభివృద్ధి

1963 64 వార్షిక నివేదికలో పెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15 : బొగ్గు, ఉక్కు, ముడి సరుకులు మొదలగు వాటి విషయంలో 1939—40 తర్వాత ప్రప్రథమంగా వాటికంటే కన్నా ఎక్కువగా మన రైళ్లు తరలా చేయగల స్థితిలో ఉన్నాయని 1963—64 సంవత్సరం భారత రైల్వేశాఖ వార్షిక నివేదిక ప్రకటం తెలుపుతోంది.

ఈ సంవత్సరంలో గత సంవత్సరం కన్నా ప్రయాణీకుల సంఖ్య, రవాణా అయిన సరుకుల సంఖ్య పెరిగింది. 1962—63లో, 175 కోట్ల మంది రైళ్లలో ప్రయాణం చేయగా 1963—64లో వారి సంఖ్య 186.7 కోట్లకు పెరిగింది, అంటే 6.74 శాతం పెరిగింది.

అదే విధంగా సరుకు రవాణా 13.46 శాతం పెరిగింది. ప్రయాణీకుల రవాణా అయిన సరుకుల బరువు 17 కోట్ల 87 లక్షల టన్నులు బొగ్గు, ఇనుప ఖనిజం, ఆహార ధాన్యాలు, ముడి పదార్థాలు, ఉక్కు ఫ్యాక్టరీలో తయారయిన వస్తువుల విషయంలో ఈ పెరుగుదల ఉంది.

రైల్వేల ఆర్థిక స్థితి ఇలా ఉంది : 1963—64లో రైల్వేలు వ్యయం నికరాదాయంలో 74.7 శాతం ఉంది. రైల్వేల మొత్తం ఆదాయం 632.21 కోట్లు. ఇది 1962—63 సంవత్సరం కన్నా 65 కోట్ల 42 లక్షలు ఎక్కువ. రైల్వేల మామూలు నిర్వహణ వ్యయం, ఈ సంవత్సరం 392.13 కోట్లు. డివిడెండ్ల క్రింద 83.45 కోట్లు చెల్లించి, ఇతర ఖర్చులు అవీ పోయిన తర్వాత మిగిలిన మొత్తం 49.24 కోట్లు అని ఆ నివేదికలో ఉంది.

చిత్తరంజన్ (రైలు ఇంజన్ల తయారీ) ఫ్యాక్టరీలో బ్రాడ్‌గేజ్ ఎ. సి. ఎలెక్ట్రిక్ రైలు ఇంజన్ ప్రప్రథమంగా 1963 నవంబరులో తయారయింది.

మామూలు రైలు ఇంజన్లు నెలకు 14 చొప్పున తయారవుతున్నాయి. 1963—64లో తయారయిన ఇంజన్లతో వాటి ఇంతవరకు అక్కడ ఉత్పత్తి అయిన రైలు ఇంజన్ల సంఖ్య 1691.

అనుకొన్నదానికన్నా ముందుగానే మార్చి 1964 నాటికల్లా వారణాసిలోని డీజిల్ రైలు ఇంజన్లు వాలుగు తయారయ్యాయి. తాతా రైలింజన్ల కంపెనీలో ఈ సంవత్సరంలో 56 మీటరుగేజి రైలు ఇంజన్లు తయారయ్యాయి. అయితే గత సంవత్సరం ఈ సంఖ్య 63గా ఉంది.

పెరంబూరులోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఒక శాశ్వత ఫర్నిషింగ్ యూనిట్ ఈ సంవత్సరంలో తయారయింది. ఈ సంవత్సరాంతానికి ఈ యూనిట్ శక్తి నెలకు 50 బోగీలను తయారు చేసేంత వరకు పెరిగింది.

పరిపాలనా సంస్కరణల

హైదరాబాదు, ఫిబ్రవరి 15 : రెవెన్యూ మంత్రి శ్రీ మాకా రామచంద్రారెడ్డి అధ్యక్షతన కృష్ణ, ప్రభుత్వం విడుదలించిన పరిపాలనా సంస్కరణల సంఘం ఇవ్వాల వరంగల్లు, ఖమ్మం జిల్లాల శాసన సభ, శాసన మండల సభ్యుల అభిప్రాయాలను సేకరిస్తుంది. రేపు 16వ తేదీన విజయవాడలో పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని శాసన సభ్యుల, శాసన మండలి సభ్యుల అభిప్రాయాలను సేకరిస్తుంది. ఫిబ్రవరి 20వ తేదీన కర్నూలులో రాయలసీమ శాసనసభల, శాసన మండలి సభ్యుల అభిప్రాయాలను సేకరిస్తుంది.

నేపాల్ ప్రధానమంత్రి శ్రీ కీర్తినిధిబిస్తీ జనవరి 31 న హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్నప్పటి చిత్రం

సుబ్రహ్మణ్యం రాజీనామా

సందా విమర్శ

పూనా (వార్ధా), ఫిబ్రవరి 14 : అధికార భాషా విధానాన్ని రూపొందించడంలో ఆహార వ్యవసాయ శాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంకు సన్నిహిత సంబంధం ఉన్నదనీ, ప్రభుత్వ విధానంపై ఆయన ఎప్పుడూ అపోహ పొందలేదనీ, మద్రాసులో అందోళన ప్రారంభమయ్యేవరకూ ఆయన ఎలాంటి కోర్కెనూ తెలియజేయలేదనీ దేశీయాంగమంత్రి శ్రీ సందా చెప్పారు.

శ్రీ వినోబాభావేతో చర్చల అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ సందా పై విధంగా అన్నారు.

హిందీ వినియోగంపై హిందీ భాషీయ ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన సమస్త హామీలను, ప్రకటనలను భావేకు వివరించినట్లు కూడా ఆయన చెప్పారు.

మద్రాసులోని తాజా పరిస్థితిని కూడా శ్రీ భావేకు తెలిపి, 1, 2 రోజులలో అక్కడ పూర్తి ప్రశాంతత ఏర్పడ గలదని చెప్పారు.

రిపబ్లిక్ దినోత్సవాన్ని సంతాప దినంగా మద్రాసులో కొంత మంది పరిగణించడంలో అక్కడ వాతావరణం కలుషిత మైనదనీ, మద్రాసులో భాషా సమస్యపై ఆందోళన ఏదాటికి పైకి మంచి ఉన్నదనీఅన్నారు.

ఆందోళన చేసిన వారిపట్ల మద్రాసు ప్రభుత్వం ఉదాసీన వైఖరి అవలంబించిందని చెప్పడానికి ఏమైనా ఆధారాలున్నాయా అన్న ప్రశ్నకు శ్రీ నందా సమాధానమిస్తూ, ఇది వారివారి అభిప్రాయంపై ఆధారపడి ఉంటుందన్నారు. పరిస్థితిని అదుపులో పెట్టడంలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం అనుసరించిన విధానాన్ని శ్రీ నందా ప్రశంసిస్తూ, ఆందోళన కారులకు వ్యతిరేకంగా ఆయన పర్యవసంగా నిలబడ్డారన్నారు.

భాషా సమస్య విషయంలో ఆచార్య భావే అభిప్రాయాలను ముఖ్య మంత్రులంతా సమర్థిస్తారనే ఆశిస్తున్నానని, ముఖ్యమంత్రులతోను, ప్రధాన మంత్రితోను, కాంగ్రెస్ అధ్యక్షునితోను వేటి రాత్రికే మాట్లాడి వారి అంగీకారాన్ని పొందుతానని, రేపు తెల్లవారగట్ల మరల వినోబాను కలిసికొని నిరాశ దీక్షా విరమణకు కృషి చేయగలనన్నారు.

నేటి సాయంకాలం నుంచి శ్రీ భావేకు కొద్దిగా జ్వరంగా ఉంది. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి బాగానే ఉన్నదని వైద్యులు చెప్పారు.

శ్రీ భావేతో ఆయన నిరశన దీక్ష దేశ ప్రజలలో అందోళన కలిగించిందని, అది వారి హృదయాలను హత్తుకున్నదనీ శ్రీనందా చెప్పారు.

హిందీ భాషేతర ప్రజలు కోరినంతకాలం ఇంగ్లీషు అధికార భాషగా ఉంటుందని ప్రభుత్వం ఇచ్చిన హామీల దృష్ట్యా నిరశన వ్రతాన్ని వెంటనే విరమించవలసినదని శ్రీ భావేను శ్రీ నందా కోరారు.

మంత్రివర్గంలో విభేదాలు : సందాతో భావే చర్చ

భాషా సమస్యపై కేంద్ర మంత్రి వర్గంలో శ్రీ పి. సుబ్రహ్మణ్యానికి గల విభేదాలను గురించి శ్రీ నందాకు అచార్య భావే వివరించారు.

ఇవి మంత్రి వర్గానికి సంబంధించిన విషయం కాబట్టి దేవు ఉపయం ఈ సమస్య సమాధానం చూస్తాని శ్రీ నందా ఒప్పుకు చెప్పారు.

ఈ విషయం గురించి ప్రధాన మంత్రితో మాట్లాడతానని శ్రీ నందా చెప్పారు. కాని వారిలువురి నుంచి ఇంకా ఇటువంటి సమాధానం రాలేదు అని వెంటనే తెలియలేదు.

ఇంత వరకూ భాషా సమస్యపై తీసికొన్న చర్యలను ప్రస్తావిస్తూ, ఈ విషయంలో అతివాదు గాని, ఛాదాసీ గాని అస్కారం లేదనీ, కేంద్రం రూపొందించిన భాషా విధానానికి ముఖ్యమంత్రులంతా ఒప్పుకున్నారనీ శ్రీ నందా అన్నారు.

శ్రీ భావే నిరాహారదీక్ష దేశంలో అందోళన కలిగించిందని, అది వారి హృదయాలను హత్తుకున్నదనీ శ్రీనందా చెప్పారు.

హిందీ భాషేతర ప్రజలు కోరినంతకాలం ఇంగ్లీషు అధికార భాషగా ఉంటుందని ప్రభుత్వం ఇచ్చిన హామీల దృష్ట్యా నిరశన వ్రతాన్ని వెంటనే విరమించవలసినదని శ్రీ భావేను శ్రీ నందా కోరారు.

ప్రపంచ సమస్యలలో విబంధ రాజ్యాల పాత్ర

ఫిన్‌లెండ్ అధ్యక్షుని ప్రశంస : తమ దేశం రమ్మని రాష్ట్రపతికి ఆహ్వానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 : ప్రపంచ శాంతిని సాధించటంలో విబంధ రాజ్యాల పాత్ర అతి ముఖ్యమైనదని ఫిన్‌లెండ్ అధ్యక్షుడు డా॥ కెక్కోనెన్ అన్నారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు గౌరవార్థం ఆయన విందుచేశారు. దేశ విధానాలలో భిన్నత్వం వున్నప్పటికీ, ఒకదానితో ఒకటి శాంతియుత సహజీవనం నెరపటం సాధ్యపడగలదని, దానికను ఆ యా రాజ్యాల మధ్య విభేదాలు సమసిపోగలవని అతిథిరాజ్యాలు తమ ప్రవర్తన ద్వారా ఋజువుపరచాలని ఆయన చెప్పారు.

"చారిత్రకంగా దేశం ముఖ్యప్రాతిపదికగానే విబంధ రాజ్యాల శాంతికోసం ప్రముఖపాత్ర వహించాలని నాకు తెలుసు. ఈ విషయంలో ఫిన్‌లెండ్ పూర్తి మద్దతు నీయగలదని నేను హామీ యిస్తున్నాను" అని శ్రీ కెక్కోనెన్ అన్నారు.

భారతదేశం, ఫిన్‌లెండ్ వేటి ముఖ్య సమస్యలలో విభిన్నాభిప్రాయం కలిగి వున్నాయని, యీ రెండు దేశాలూ ప్రపంచశాంతికి రాజ్యాల మధ్య సహకారానికి పాటుబడుతున్నాయనీ ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ సమస్యలను శాంతియుత మార్గంలోనే పరిష్కరించాలని భారత ప్రభుత్వం చేసే కృషికి తాను ఎంతగానో సంతోషిస్తున్నానని ఆయన అన్నారు.

రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఫిన్‌లెండ్ రాజధానిలో డా. కెక్కోనెన్ ఆప్యాయంగా, లోతయిన విషయాలను కలిసికట్టుగా పంచిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

"పిలలకు లభించే విద్యపైనే భవిష్యత్తు ఆధారపడివుంది-"

తిరుపతిలో గవర్నరు ప్రసంగం

తిరుపతి, ఫిబ్రవరి 14 : పిల్లలకు లభ్యమయ్యే విద్యపిదనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టాభి భూదేవిళ్లు నేడిక్కడ చెప్పారు.

తిరుపతి మునిసిపాలిటీ గవర్నరు గౌరవార్థం ఏర్పాటుచేసిన పౌరసన్మాన సభలో ఆయన ప్రసంగిస్తూ, "ఈ దేశంలో ప్రతి బాలుడు,బాలికకు విద్య సమకూరేలా"లని చెప్పారు.

"మనం గాంధి, నెహ్రూల పేర్లు తాలుగురించి ఎంతగానో మాట్లాడుతాము. అయితే మనకు వారు బోధించిన ఆ సిద్ధాంతాలను మనం అమలుజరపకపోయినట్లయితే, ఆ సిద్ధాంతాల గురించి మాట్లాడడంలో అర్థంలేదు. మన ప్రవర్తనాలను మనం మెరుగుపరుచుకోనట్లయితే మనం ఎక్కడ పనిచేసినప్పటికీ, ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని మనం జయప్రదంగా చేయలేము" అని ఆయన చెప్పారు.

ఈ పౌర సన్మానాన్ని తిరుపతి మునిసిపాలిటీ వైస్‌చైర్మన్ శ్రీ పి. ఎస్. గురువారెడ్డి ఏర్పాటు చేశారు.

గవర్నరు తన ప్రసంగంలో మద్రాసులో హిందీకి వ్యతిరేకంగా విద్యార్థులు చేస్తున్న అందోళనను గురించి ప్రస్తావించి ఇందుకు ఎవరినీ నిందించలేమని అన్నారు.

వైస్ చైర్మన్ శ్రీ వెంకటముని పిల్లి వందన సమర్పణచేశారు.

విజయవాడ వార్తలు

శ్రీ ఎస్. ఎమ్. ఎ. ఖుద్దూస్

విజయవాడ, ఫిబ్రవరి 14 : విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ వైస్‌చైర్మన్ శ్రీ ఎస్. ఎమ్. ఎ. ఖుద్దూస్ ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యుడుగా నామినేట్ చేయబడ్డారు.

ఈ సందర్భంలో శ్రీ వీరం సంజీవరెడ్డి కాంగ్రెస్ సేవాదళంవారు శ్రీ ఖుద్దూస్ గౌరవార్థం ఒక అల్పాహారవిందును గుణరాతి మండల్‌హాలులో ఏర్పాటుచేశారు.

సభకు కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ అబ్దుల్ అలీఖాన్ అధ్యక్షతవహించారు. డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, శ్రీ పచ్చిపులుసు సుబ్బారావు ప్రభృతులు ప్రసంగించారు.

సభలో పట్టభద్రుల అసోసియేషన్‌వారు శ్రీ ఖుద్దూస్‌కు సన్మానపత్రం సమర్పించారు. అందులో వారు తిరిగి ఇంటర్ మీడియేట్‌ను విద్యారంగంలో ప్రవేశపెట్టాలని కోరారు. (స్వ. వి.)

విజయవాడ వర్తక గుమాస్తాల విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 14 : మాఘశుద్ధ త్రయోదశిని జాతీయ కార్మికదినంగా గుర్తించి, అరోజున కార్మికులందరికీ పెలవు దినంగా ప్రకటించాలని విజయవాడ వర్తక గుమాస్తాలసంఘం నేడు ప్రభుత్వానికి, యజమానులకు విజ్ఞప్తిచేసింది.

వర్తక గుమాస్తాల సంఘం అధ్యర్యాన నేడు శ్రీ విశ్వకర్మ జయంతి, జాతీయ కార్మిక దినోత్సవం జరిగాయి. సభకు శ్రీ జి. ఎల్. నరసింగరావు అధ్యక్షతవహించారు. శ్రీ బసవరామారావు శ్రీ విశ్వకర్మపూజ చేశారు. శ్రీయుతులు గుజ్జారి సింహాచలం, బాయన అప్పారావు ప్రసంగించారు.

శ్రీ చుండూరు మల్లిఖార్జునరావు వందన సమర్పణం చేశారు.

'బాలభారతి' సంగీత పోటీ ఫలితాలు

విజయవాడ,ఫిబ్రవరి13:సంక్రాంతిపండుగల సందర్భంలో విజయవాడ 'బాల భారతి—బాల విద్యాలయం' వారు నిర్వహించిన శాస్త్రీయ సంగీత పోటీలలో చిరంజీవి కమ్మూరి గోపాలరావుకు మొదటి బహుమతి లభించింది. తాడికొండ విజయలక్ష్మికి రెండవ బహుమతి, పరుచూరి విజయలక్ష్మికి మూడవ బహుమతి లభించినవి.

ఉత్తమ ప్రత్యేక బహుమతి పీడిత కృష్ణకుమారికి లభించింది. అద్దేపల్లి విద్యావతి, పులిపాక రమాదేవి, పి. సీతమంతివిలకు ఇతర బహుమతులు లభించినవి.

లలిత సంగీత పోటీలలో తక్కెళ్లపాడు దుర్గాప్రసాద్‌కు మొదటి బహుమతి, శివలెంక శేషుమాంబకు రెండవ బహుమతి, జీలకర్ర శేషుకు మూడవ బహుమతి లభించినవి. తాడికొండ విజయలక్ష్మికి ప్రత్యేక బహుమతి లభించింది. పావురిశారద, నోరి చంద్రశేఖర్, పరికొండ మంజరికు ఇతర బహుమతులు లభించినవి.

శ్రీ కంభంపాటి అప్పాజీరావు, హెంగుమ్మి విశ్వనాథంగారలు జడ్జీలుగా వ్యవహరించారు.

"పన్నా" నాటక ప్రదర్శనం

ఈనెల ఏడవతేదీరాత్రి శ్రీ అమరాంధ్ర నాట్యమండలి (రిజిస్టర్డ్) వారు విజయవాడలోని శ్రీ వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయ హాలులో "పన్నా" అనే చారిత్రాత్మక నాటకాన్ని విజయవంతంగా ప్రదర్శించారు. ఈ నాటకం శ్రీ కె. కుటుంబరావు నహాయార్థం మండలివారు నుచితంగా ప్రదర్శించారు. కథ : మేవాడ రాజ్యాన్ని పాలిస్తున్న విక్రమసింహుడు దురలవాట్లకు లోనయి రాజ్యపాలనను అలక్ష్యం చేస్తుంటాడు. సారాయి మత్తులో ఒకపారి తన తల్లి శాంతాదేవిని దుర్భాషలాడుతాడు. శాంతాదేవి ఆత్మహత్యకు పూనుకుంటుంది. రాజ్య పరిపాలనలో నిర్లక్ష్యం చేయటం వారసంగా మంత్రులు, సేనానులు రాజును వదలి ప్రక్కనచేరి విక్రమసింహుని పినతల్లి కుమారుడైన పృథ్వీసింహుని రాజుగా చేస్తారు. శాంతాదేవి తన మనస్సులో అగ్నిని చల్లార్చు కొనేందుకూ వనవిరుడిని ప్రోత్సహించి విక్రమసింహుడిని, ప్రధానిని చంపిస్తుంది. విక్రమసింహుడు తమ్ముణ్ణికూడ చంపే ప్రయత్నంలో వుండగా అంతఃపుర పరిచారిక పన్నా తన కొడుకుని వారికి బలిచేసి యువరాజును రక్షించి అడవులలోకి పోగా అక్కడ ఆమెకు భర్త దర్శనం కావటం, వారు తిరిగి వచ్చి సైన్యాలను కూడ గట్టుకొని యువరాజునుచ ట్టాభిషిక్తుడిని చేయటం ఇందులో కథ, నాటకంలో నేపథ్య సంగీతం బాగున్నది. నేపథ్య గాయకులు శ్రమించారని చెప్పవచ్చు.

టి. టి. కె. విధానాలతో దేశం దివాళా

— రాజాజీ నిశిత విమర్శ

బొంబాయి, ఫిబ్రవరి 15 : స్వాతంత్ర్య ప్రాప్తి నాటి నుండి కాంగ్రెస్ అనుసరించిన పరిపాలనా పద్ధతులను, ఆర్థిక విధానాలను నిశితంగా విమర్శిస్తూ, ప్రస్తుత పరిస్థితిని నవ్యంగా అవగాహన చేసుకొని, ప్రజల స్థితిగతులను మెరుగు పరచడానికి అవసరమైన కార్యక్రమం రూపొందించ గలిగినది స్వతంత్ర పార్టీ మాత్రమే అని నిన్న ఇక్కడ చౌపాటిలో జరిగిన బహిరంగ సభలో శ్రీ రాజగోపాలాచారి ప్రకటించారు.

రూపాయి విలువ తగ్గిపోవడంతో అన్ని వస్తువుల ధరలు పెరిగాయనీ, రైతులకు న్యాయంగా రావలసిన ప్రతిఫలం లభించకపోగా, జీవితావసర వస్తువులను అతనికి తక్కువ ధరలకు లభింప చేయడంలో ప్రభుత్వం విఫలమైనదనీ, పైగా తాను నిర్మించిన ధరలకే పంటలను అమ్మవలసిందని ప్రభుత్వం ఆజ్ఞపిని నిర్బంధిస్తున్నదనీ శ్రీ రాజగోపాలాచారి అన్నారు. స్వాతంత్ర్య ప్రాప్తి అనంతరం 18 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న ప్రభుత్వం తన బాధ్యతా నిర్వహణలో విఫలమైనదని ఆయన అన్నారు. "ఎన్నికలలో గెలుపొంద గలమని మనం ఆశించేందుకు వీలులేదు. తమ అసమర్థతకు వారు లజ్జ పడేలా చేసి, వారు పదవులకు రాజీనామా చేసేలా చేయగలము మీ మాత్రమే మనం ఆశించ వలసి ఉన్నది." అని శ్రీ రాజాజీ అన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి విధానాలను అత్యంత నిశితంగా ఆయన విమర్శించారు.

పరోక్ష పన్నుల భారం నానాటికి మితిమీరడంతో దేశప్రజలు కటికి దరిద్రులైనారని ఆయన అన్నారు. "ప్రజలు దుర్భర బాధలకు గురి అవుతుంటే అపారమైన సంతోషం పొందే క్రూర స్వభావుడు ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి" అని ఆయన వర్ణించారు. ఆర్థిక మంత్రిగా ఆయననే కొనసాగనిస్తే ఆయన దేశాన్ని దివాళా తీయించ గలరని శ్రీ రాజాజీ అన్నారు.

ఆర్థిక మంత్రి లోగడ "అప్పుడప్పుడు రాజీనామా చేస్తానంటు డే వారనీ, అయితే ప్రధానమైన సమస్యల పై సైతం "కాంగ్రెస్ ప్రభుత్వం అదే రీతిలో యోచిస్తున్నందున, తాచిక రాజీనామా చేయరాదని ఆయననిర్ణయించుకున్నట్టు కనిపిస్తున్నా"దని, శ్రీ రాజాజీ వివరించారు.

"సోషలిజం" అనేది ప్రజలను మోసగించడానికి ఉపయోగించే తియ్యని మాట అనీ, ఆ విధానం ఫలితంగా వ్యక్తి అంతర్జాతమైన బలవంతరమైన రాజ్యాంగ వ్యవస్థ ఆవిర్భవించిందనీ, "సోషలిజం ప్రభుత్వ పెత్తనంగను, శ్రీ కృష్ణమాచారి చేతులలో ఆ పెత్తనం క్రూరత్వంగాను" పరిణమించిందనీ ఆయన అన్నారు.

బ్యాంకు ఖాతాలనుగోప్యంగా ఉంచుకోవడమనే వాగారిక సమాజ సంప్రదాయాలకు ఆర్థిక మంత్రి స్వస్తి చెప్పారనీ, "అవరోధ పరిశోధనలో ప్రభుత్వం అట్టి చర్యలు గైకొనవచ్చునని, నవి టి. టి. కె.కు పంతోషదాయకం" అని శ్రీ రాజాజీ అన్నారు. శ్రీ కృష్ణమాచారి "తనకు లవ్వమిత్రుడనీ ఆయనను గురించి అలా విమర్శించడం తనకు బాధాకరమని శ్రీ రాజాజీ అన్నారు. "పరిపాలించే వ్యక్తి మంచి వాడు గాను, దయామయుడుగాను ఉండాలి. అవివేకిన్నైనా సింహాసన మెక్కించవచ్చు కాని క్రూర స్వభావం కలవాడికి మాత్రం పరిపాలనాధికారం ఇవ్వరాదు" అని పేర్కొని ప్రభుత్వంలోని తడితరులను తానావిధంగా వర్ణించడం లేదని శ్రీ రాజాజీ వివరించారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రభుత్వ నాయకత్వాన్ని చేపట్టినప్పుడు తానెంతగానో ఆశించా. నీఆయన నభినందించారనీ, ఆయన కృతకృత్యుడు కావాలని దైవాన్ని ప్రార్థించానని, "అయితే ఆయన వల్ల నిస్పృహ కలిగిందనీ చెప్పడానికి చింతిస్తున్నాను" అని శ్రీ రాజాజీ అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన ఆచార్య యస్. జి. రంగా ప్రసంగిస్తూ స్వతంత్ర పార్టి ఆశయాలను వివరించారు. పూర్వం కంటే నేడు ఎక్కువగా ప్రజలు తమ పార్టి ఆశయాలను అవగాహన చేసుకొంటున్నారని శ్రీ రంగా అన్నారు. గత ఎన్నికలలో తమ పార్టికి 85 లక్షల ఓట్లు లభించాయనీ, అది మిగిలిన ప్రతి పక్షాల కంటే అధికమనీ, తమ పార్టి రాజ్యసభ లోకసభలలో ప్రధాన ప్రతిపక్షమైనదనీ ఆయన పేర్కొన్నారు.

—:o:—

కర్నల్ రమణారావు కాలధర్మం

మద్రాసు, ఫిబ్రవరి 15 : రిటైర్డు ఐ. ఎమ్. ఎస్. ఉద్యోగి ప్రఖ్యాత సైద్యులు కర్నల్ కె. వి. రమణారావు ఇక్కడ అడయారులోని వారి స్వగృహంలో నిన్న పరమపదించారు. మరణించే నాటికి వారి వయస్సు 77 సంవత్సరాలు. వారు కొంత కాలంగా వ్యాధిగ్రస్తులుగా ఉన్నారు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో కర్నల్ రమణారావు పని చేశారు. మధ్య కాలంలో ఆయన బల్లా వైద్యశాఖ అధికారిగా అనేకచోట్ల పనిచేశారు. 1946లో పింఛను పుచ్చుకున్నారు. కర్నల్ రమణారావు అల్లోపతితో పాటు, హోమియో వైద్యంలో కూడా అందిపేసిన చెయ్యి. కర్నల్ రావుకు ఒక కుమార్తె ఉన్నది. వారి అల్లుడు శ్రీ ఎస్. ఆర్. కైవార్, ఐ. పి. యస్., రెవెన్యూబోర్డు సభ్యుడుగా పని చేస్తున్నారు.

కలకత్తాలో హిందీ చిత్రాల నిలిపివేత

అధికారభాషా ఉద్యమ ఫలితం

కలకత్తా, ఫిబ్రవరి 15 : కలకత్తాలో పెక్కు సినిమాహాలుల వద్ద హిందీ వ్యతిరేక కోడ్యము వాదులు ప్రదర్శనలు జరిపిన ఫలితంగా నిన్నటి నుండి అన్ని థియేటర్లలో హిందీ చిత్రాలను ప్రదర్శించడం నిలిపివేసి బెంగాలీ లేక ఇంగ్లీషు చిత్రాలను చూపడం ప్రారంభించవలసి వచ్చింది.

సుమారు 40 థియేటర్లు ఈ విధంగా మార్పు జరిపాయి. అది వీలుపడని హాలులో ప్రదర్శనలను నిలిపి వేశారు.

హిందీ చిత్రాలు ప్రదర్శిస్తున్న థియేటర్ల వద్ద ప్రజా సమూహాలు చేరి హిందీలోని పోస్టర్లను తొలగించవలసిందని కోరారు. కొన్ని సందర్భాలలో హిందీ వ్యతిరేక ప్రదర్శకులే స్వయంగా ఆ పోస్టర్లను చింపివేశారు.

—:o:—

భారత్ సహాయంతో త్రిశూలీ ప్రాజెక్టు

నేపాల్‌లో పైయేడు పూర్తి కాగలదట

త్రిశూలీబజార్ (నేపాల్), ఫిబ్రవరి 14 : భారతదేశ సహాయంతో 10 కోట్ల రూపాయల వ్యయంతో నేపాలులో నిర్మించబడుతున్న త్రిశూలీ హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు వచ్చే సంవత్సరం పూర్తవుతుంది. ఇది పాంశికంగా ఉన్నతపరిమాణంలోనూ, తక్కువ ఖర్చులోనూ తయారుకాగలదు.

3000 కిలోవాట్ల శక్తిగల మొదటి విభాగం యీ సంవత్సరం జూన్‌నెలలో పని ప్రారంభిస్తుంది. మరో 6 నెలలలో రెండవది సిద్ధంగా వుంటుంది. మొత్తం నిర్మాణం పూర్తి అయ్యేసరికి యీ ప్రాజెక్టు 17000 కిలోవాట్లు శక్తిగలదై వుంటుంది. ఇదికాక మరో 3000 కిలోవాట్ల విభాగం అత్యవసర స్థితిలో ఉపయోగార్థమై సిద్ధంగావుంటుంది. కనుక యీ ప్రాజెక్టు మొత్తంశక్తి 20000 కిలోవాట్లన్నమాట. ఇది నేపాల్‌లోకెల్ల పెద్ద ప్రాజెక్టు. పని పూర్తిగావలసినకాలం అతి స్వల్పంగా వుండటంచేత పనివారు రాత్రింబవళ్ళు పనిచేస్తున్నారు.

ఈ ప్రాజెక్టును కట్టాలని 1930 లో నేపాల్‌రాజు న్యర్గీయ త్రిభువన్ అనుకున్నారు. అయితే 1953 లో భారతీయ నిపుణుల సంఘం ఒకటి పర్యేజరిపి వివేదిక సమర్పించింది. అటుపిమ్మట నేపాల్ ప్రభుత్వం కోరికపై భారతదేశం సహాయం చేస్తోంది.

ఈ ప్రాజెక్టు పూర్తికాగానే కాట్మాండూ, త్రిశూలీ మధ్య 45 మైళ్ళ పొడవున ఒక రోడ్డు నిర్మిస్తారు. వైద్యశాలలు, పాఠశాలలు మొదలైన అధునిక సౌకర్యాలుగల ఒక పేట తయారవుతుంది.

—:o:—

బందరులో రంజాన్

బందరు, ఫిబ్రవరి 13: రంజాను పండుగ ఇక్కడ వైభవంగా జరిగింది. సుమారు పాలుపేల మంది మహమ్మదీయులు బొంబాయి కొటువద్ద నున్న 'ఈద్‌గా'లో ప్రార్థనలు జరిపారు

గంటల పంచాంగం

శ్రీక్రోధి సం॥ మాఘ బ॥ పాడ్యమి 1965 సం॥ ఫిబ్రవరి 16 మంగళవారం సం॥ పాడ్యమి : తె 3 45: పమ రా. 10-1; వర్జ్యం : ప. 10 41 మొ॥ 12-12 వరకు; వర్జ్యం : తె, 5-41 మొదలు.

1965 సం॥ ఫిబ్రవరి 17 బుధవారం బు॥ విదియ : రా. 2-12 వుబు॥ రా. 9-2 శేష వర్జ్యం : ఉ 7-13 వరకు వర్జ్యం తె. 4-3 మొదలు 5-37 వరకు

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు వలి పేయకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ మాఘ బహుళ పాడ్యమి మంగళవారం

ఉత్తర ప్రత్యుత్తరాలు

చైనా భారత దేశాల ఉత్తర ప్రత్యుత్తరాలకు అంతువున్నట్లు కనిపించదు. ఈ ఉత్తరాలలో కొత్త విషయం ఏదీ వుండదు భారత దేశంమీద పెకింగు యేవో ఆరోపణలు చేయడం, వాటికి ఢిల్లీ సమాధానం చెప్పడం- ఈ విధంగా ఉత్తర ప్రత్యుత్తరాలు అనంతంగా సాగుతున్నాయి కొలంబో ప్రతిపాదనలవల్ల ఏర్పడిన పరిస్థితిని భారత్ ఉపయోగించుకొని లాభం పొందుదామని చూస్తున్నట్లు చైనా ఆరోపిస్తుంది కాని అవిధంగా చేయడంలేదని భారత్ తిరిగి వివరిస్తుంది చైనా సాగించిన దురాక్రమణను మరొకమారు విడమర్చి చెప్పడం జరుగుతుంది. కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా అమోదించ వలసిందని వాటి వల్ల వచ్చిన సదవకాశాన్ని ఉపయోగించవలసిందని భారత ప్రభుత్వము చైనాకు సలహా ఇస్తుంది. ఇప్పుడు చైనాకు పంపిన కొత్త లేఖలో కూడ భారత దేశం పెకింగుకు అటువంటి సలహానే ఇచ్చింది.

కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా అమోదించకపోగా వాటివల్ల ఉత్పన్నమైన పరిస్థితిని చైనా బ్రహ్మాండంగా స్వలాభంకోసం వాడుకుంటుంది 1962 లో దురాక్రమణ సాగించి అంతకుముందు ఆక్రమించుకొన్న భూ భాగాలలో చైనా తన ఉనికిని విపరీతంగా బలపరచుకొంటున్నది. ఈ విషయాన్ని భారతప్రభుత్వం తన లేఖల్లో గూడ చెబుతున్నది. అందువల్ల కొలంబో ప్రతిపాదనలద్వారా చైనా లాభం పొందకపోవడమనే అంశమే లేదు.

ఆ ప్రతిపాదనల కారణంగా యేర్పడిన పరిస్థితిని ఉపయోగించుకొనే భారత సరిహద్దుల్లో చైనా అపార సైనిక బలాలను కేంద్రీకరిస్తున్నది టిబెట్ లో రాకెట్లను తెచ్చి పెడుతున్నట్లు కూడ వార్తలు వస్తున్నాయి చుంబి లోయలో చైనా సైనిక విహారం అధికమైనట్లు రక్షణ శాఖ ఉపమంత్రి డాక్టర్ బి. కె. రాజు ఇటీవల చెప్పారు హిమాలయ రాజ్యాలలోకూడ చైనా అలజడి కలిగిస్తున్నది సిక్కిం సరిహద్దు అతిక్రమణలు సాగిస్తూ భయ పెట్టాలని చూస్తున్నది. హిమాలయ రాజ్యాలు [illegible] కూడా కృషి చేస్తున్నట్లు తెలియవస్తున్నది

భారత దేశంపట్ల చైనా వ్యవహరిస్తున్న ఎద్దుల ఈ విధముగా వున్నది— ఇది యిలా జరగడం కొలంబో ప్రతిపాదనలు తర్వాతనే అధికమైనదని మనం గ్రహించాలి చైనా పాగిస్తున్న ఈ పనులపల్ల మన సరిహద్దులలో కొత్త పరిణామం ఏర్పడింది చైనా అణుబాంబు నిర్మాణంకూడ ఈ పరిస్థితిని మరింత ఉద్రిక్తి పరుస్తున్నది. దీనికి విరుగుడుగా భారత దేశం ఏమి చేస్తున్నది? సైనికంగా మిత్ర రాజ్యాల అండతో ఏదో కొంత సామర్థ్యాన్ని చేకూర్చుకోగలుగుతున్న మాట నిజమే

సైనికంగా చైనాను ఈ పారి నిలవరించగల శక్తికూడ మనకు వున్నట్లు రక్షణమంత్రి మొదలైనవారు అంటున్నారు. కాని ఈ వ్యవహారం ఒక సైనిక పాటవంతో పరిష్కారంగాదు. రాజకీయంగా చైనాను ఎదుర్కోవడానికి చేస్తున్న ప్రయత్నం ఏమిటి? ఇందుకు స్పష్టమైన, ఖచ్చితమైన సమాధానం లేదు మనం అనుసరించే తక్కిన అన్ని విధానాల మాదిరిగానే ఇది కూడ కొంత అస్తవ్యస్తంగా, అస్పష్టంగా వుంటున్నాయి ఈ పరిస్థితిని త్వరలో కూడ సరచుకొనని పక్షంలో సైనిక పాటవం పెరిగినా అంత లాభదాయకం కాకపోవచ్చు. ఈ విషయంలో శ్రద్ధ చూపడం అవసరం.

రాజ్యాంగ సవరణ హానికరం

యు.పి. హిందుస్థానీ అకాడమీ అధ్యక్షుని హెచ్చరిక

అల్లాహాబాద్, ఫిబ్రవరి 15 : దక్షిణదేశంలో హిందీ వ్యతిరేక ఉద్యమం సమస్యను పరిష్కరించే నిమిత్తం రాజ్యాంగాన్ని సవరించాలని ఉత్తరప్రదేశ్ హిందుస్థానీ అకాడమీ అధ్యక్షుడు శ్రీ సి.డి. రావు నిన్న ఇక్కడ హెచ్చరిక చేశారు.

మద్రాసులో సహా దక్షిణ రాష్ట్రాలలో హిందీ వ్యతిరేకోద్యమం సందర్భంగా చెలరేగిన దౌర్జన్య సంఘటనలు అవేశపూరితులైన ప్రజలు ఆలోచితంగా చేసినకావనీ, సుశిక్షిత యోధులచే రూపొందించిన పథకప్రకారం జరిగినవనీ శ్రీ రావు అన్నారు. మద్రాసు తదితర దక్షిణ రాష్ట్రాలలో పర్యటన జరిపి నిన్ననే ఆయన ఇక్కడకు తిరిగి వచ్చారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు :"దక్షిణ ప్రాంతంలోని ప్రజలందరూ హిందీకి వ్యతిరేకులని భావించడం పొరపాటు. వంచన వల్ల పెక్కుమంది హిందీకి వ్యతిరేకులుగా చేయబడినారు. నిజమైన భయ సంశయాలను మనం నివారించవలసి ఉన్నది. అయితే ఈ దౌర్జన్య చర్యలకు తీవ్రవాదులమైతే మనం హిందీకి భారత జాతీయ తక్కు అవకాశం చేసిన వారం కాగలం".

దేశ భవిష్యత్తుపై పాని కలిగించే విషయాలలో ప్రభుత్వం లొంగిపాటు విధానాన్ని అనుసరించరాదనీ అధికార భాష విషయమై రాజ్యాంగాన్ని సవరించాలనుకోవడమంటే కేవలం భాషా సమస్యనేకాక జాతి ఆత్మ గౌరవానికి సహితం భంగం కలిగించిన వారం కాగలమని హెచ్చరిక చేయదలచినానని ఆయన పేర్కొన్నారు.

బొంబాయిలో హిందీ వ్యతిరేకుల ప్రదర్శనలు

తమిళనాడులో మరణించిన వారిపట్ల సానుభూతి ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 15 : హిందీ వ్యతిరేకోద్యమం సందర్భంగా తమిళనాడులో అసువులు బాసిన వారిపట్ల సానుభూతి సూచకంగా ద్రవిడ మున్నేట్ర కజగం తూర విశాఖకు చెందిన 200 మంది కార్యకర్తలు నిన్న ఇక్కడ మౌనంగా వూరేగింపు జరిపారు. ప్రశాంతంగా మెలగవలసిందని ప్రదర్శనల నిర్వాహకులు తమ అనుయాయులకు విజ్ఞప్తి చేశారు.

———:o:———

అలెప్పీ, ఫిబ్రవరి 14 : అలెప్పీ సబ్జిలాలో నూరండి ప్రభుత్వం కుష్ఠు నివారణ కేంద్రం లోని పెయ్యిమంది రోగులలోదాదాపు250మంది నిన్న కుష్ఠు వ్యాధి నివారణశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయం ముందు సత్యాగ్రహాన్ని ప్రారంభించారు.

తూర నరవరాల అధికారులు తమ రోజువారీ నిత్యం కోటాను 18 పౌండ్లకు తగ్గించి వేయడం నిరసనగా ఈ సత్యాగ్రహం జరిపినట్లు వారు తెలిపారు.

సింహావలోకనం

నాల్గవ ప్రణాళిక-2

శ్రీ ఇంద్రమల్ హోత్రా

నూతన ఆర్థిక సంవత్సరం ప్రారంభమవుతూ వుండగా నాల్గవ ప్రణాళిక ఏ విధంగా పయనిస్తుందో అనే విషయం ఆసక్తి కలిగిస్తుంది. దారి, తెన్నూ తోచక యిక్కడ అధికారులు కొట్టుకుంటూ ఉంటారు. ఇదినిజమే అయినప్పుడు ఈ భారీలు భర్తీ కాకపోవటానికి ఈ లక్షణాలే కారణం అని అనవలసి వుంది. కాని ఈ స్థానాలకు తగిన మనుష్యులు దొరకటం అనే సమస్య పెద్ద సమస్య. ఇందుకు నిజమైన కష్టాలుగూడా ఉన్నాయి. అయితే యిందుకు ఇంతకాలం పట్టాలా ? అన్నది ప్రశ్న. ఆ ప్రశ్నకు జవాబులేదు.

ప్రణాళిక సంఘంలోకి ఎవరిని పనితో వారిని తీసుకోవటం తగదని శ్రీ శాస్త్రి శ్రీ అశోక్ మెహతాలు నిశ్చయించుకున్నారు. వీరి ఈ నిశ్చయం, వివేకవంతమైనది. ఈ సంఘంలోకి సభ్యులుగా తీసుకోతగినవారు నూటికి నూరుపాళ్లు నిపుణులై ఉండవలసిన అవసరం లేదు. కాని వారికి పరిశ్రమలతో పరిచయము, వ్యవసాయంలో అంతో ఇంతో జ్ఞానము ఉండి తీరాలి. అంతేగాక వారికి ఈ పరిశ్రమల పట్ల వ్యవసాయంపట్ల అనురక్తి, ఆ సక్తి ఉండాలి.

దేశంలో ఈ రకమైన అర్హతలు అచ్చపడి ఉన్నవారు ఆట్టి మంది లేరు. అటువంటి వారు ఎవరైనా ఉంటే వారు, ప్రణాళిక సంఘంలో చేరటానికి పాత్రుత్వం చూడటం లేదు.

ఇందుకు ఒక ఉదాహరణ, శ్రీ అచ్యుత్ పట్వర్ధన్. ఆయనను ప్రణాళిక సంఘంలో చేరవలసిందిని కోరారు. అతి ముక్త సరిగా ఆయన "నాకు ఆ పదవి అక్కరలేదు" అన్నారు.

ప్రణాళిక సంఘానికి యింకోసమస్య గూడా ఉంది. ఆ సంఘంలో కనీసం నలుగురు అగ్రనాయకులైనా సభ్యులుగా ఉండాలి. ప్రధాన మంత్రి, దేశీయాంగ మంత్రి, విదేశాంగమంత్రి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు ఈ ఏర్పాటు విషయంలో ఎటువంటి తగాదా పడకూడదు. పైగా ఈ సంఘంలోకి ఎవరైనా సభ్యులను తీసుకోవాలంటే ఈ నలుగురూ అంగీకరించాలి అటువంటి అంగీకారం, అనేక కారణాల వల్ల ఎల్లప్పుడూ సాధ్యంకాదు. ఒకప్పుడు వ్యక్తి సంబంధమైన కారణాలు యింకొకప్పుడు మనస్సంబంధమైన కారణాలూ ఇందుకు అడ్డం వస్తుంటాయి. ఒకప్పుడు ఒక పెద్ద మనిషిని ప్రణాళిక సంఘంలోకి తీసుకోవాలన్న ప్రతిపాదన వచ్చింది. ఆ పెద్ద మనిషి, దేశంలో అతి ప్రముఖమైన ఒకానొక ఆర్థిక సంస్థలో పెద్ద ఉద్యోగాన్ని గూడా నిర్వహించి ఉన్నారు. ఇప్పుడు పైన పేర్కొన్న ఏ కారణం చేత అయినా అనండి ఆయనను ప్రణాళిక సంఘంలోకి తీసుకోవాలనే ప్రతిపాదన బుట్టదాఖలైంది.

శ్రీ ఎస్. జి. బార్వే విషయంలో యిది ఇంకో రకంగా జరిగింది. శ్రీ బార్వే మహారాష్ట్ర ఆర్థిక మంత్రిగా ఉంటున్నారు. ఆయనను ఒకప్పుడు ప్రణాళిక సంఘంలోకి తీసుకోవాలనుకున్నారు. తీసుకోవటం జరిగిందని గూడా అనుకున్నారు. కాని మహారాష్ట్ర ప్రభుత్వం అడ్డు పడింది. ఆయనను 'విడుదల' చేసేందుకు వీలులేదు అని ఖచ్చితంగా చెప్పివేసింది.

కొందరు ప్రణాళిక సంఘంలోకి శ్రీ టి. కె. నైహ్రూను తీసుకుంటే బాగుంటుందన్నారు. శ్రీ నైహ్రూ అమెరికాలో భారత రాయబారిగా ఉంటున్నారు. అంతకు ముందు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా పనిచేశారు. ఆయనను ప్రణాళిక సంఘంలోకి తీసుకోవాలన్న ప్రతిపాదన నిజంగా ఆకర్షణీయంగా ఉంది. కారణాలకోసం గూడా వెతుక్కోవలసిన పని లేదు. ఆయన మంచివేత్త. ఆయనను తీసుకు రావాలంటే అమెరికాలో రాయబారిగా ఎవరిని వేయాలనే ప్రశ్న వచ్చింది. ఈ రెంటికీ ముడి పడ్డాయి. వాషింగ్టన్‌లో శ్రీ నైహ్రూ, బ్రస్సెల్స్‌లో శ్రీ కె. బి. లాల్ వాలా గట్టి పని చేస్తున్నారు. ఆ అబ్బదిగ్గజాలు కదిపి లాభంలేదని ఢిల్లీలోని కొందరు విధాన నిర్దేశకులు భావించారు. కనీసం యింకో సంవత్సరమైనా వారిని అక్కడ ఉంచితే. వాల్గవ ప్రణాళికకు అవసరమైన సహకారం విషయమై అమెరికాలో శ్రీ నైహ్రూ, పక్షమున జరోపాలో శ్రీ లాల్ చేయదగు పని అంతా పూర్తి చేయటం సాధ్యం అవుతుందనీ, అందువల్ల వారిని ఈ సంవత్సరంలోగా ఎక్కడికీ కదపరాదని పీఠ తేల్చారు.

వాల్గవ ప్రణాళికకు అవసరమైన సహకారం విషయమై ఇటు పాశ్చాత్య రాజ్యాలు అటు సోవియట్ రష్యా గూడా మంచి ఉత్సాహం చూపుతున్నాయి. ఈ సహకారం లభించే అవకాశాలు నిరుటికంటే ఎక్కువ తేజస్సుతోగూడి ఇప్పుడు కనిపిస్తాయి. ఇప్పటివరకు ఈ సహకారము సమర్పణా వ్యవహారాలకు సంబంధించినదాకామాట అంతా అటూ శ్రీ నైహ్రూ యిటు శ్రీ లాల్ చేతుల మీదుగా నడుస్తోంది. వారు ఈ పనిని సమర్థతతో నిర్వహిస్తున్నారు. విజయం గూడా పొందుతున్నారు. ఇందువల్ల గూడా ఈ యిద్దరినీ కదపరాదని చేస్తున్న వాదానికి గట్టి బలం చేకూరింది.

ఏమైనా దేశంలో జరుగవలసినవని, సాధించవలసిన కార్యము ఒకటి ఉంది. దేశంలో ఆర్థిక అభివృద్ధిని నిషేధించటానికి పెట్టుకున్న పాధన విశేషం మంచి పదునుగా పనిచేయాలి అంటుంది దానికి మంచిపదును అబ్బేటట్టు చేయాలి.

పూర్వపు ప్రధాని శ్రీ నైహ్రూ దేశంలో ప్రణాళిక పద్ధతి అభివృద్ధిని పాధించటానికి పూర్తిగా పిబ్బందిని పాధనంగా చేసుకోకపోయినా అదే ప్రధానమైన సాధనంగా వ్యవహారం నడిపించారు. ప్రభుత్వ పిబ్బంది- ఉద్యోగపు పిబ్బందిని పిబ్బందిని ప్రోత్సాహం, అభివృద్ధిని సాధించటానికి తరుణం తిరిగిపోయింది. అది ఇప్పుడు పనికిరాదు. పిబ్బంది బాధ్యతలు ఎక్కువ పరిశ్రమలు, భారీ ఇంజనీరింగు పరిశ్రమలు, ఇంకా ఇతరములైన అనేక రకాల పరిశ్రమలు తలెత్తుతున్నాయి. ఇన్ని పరిశ్రమలను ఒక్క పరిశ్రమల మంత్రిత్వశాఖ సంబాళించుకోగలదా అని శ్రీ మెహతా ఆశ్చర్యపడ్డారు. ఆశ్చర్యాన్ని

> నాల్గవ ప్రణాళికకు ఇంకా ఒక సమస్య అయిన రూపాయ అంటూ ఏర్పడక పోవటానికిగాను ప్రధానకారణంగూడా ఉంది. ప్రణాళిక సంఘంలో రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఒకటి శ్రీ టి. ఎన్. సింగ్ కేంద్ర మంత్రి అవటంవల్ల ఖాళీ అయింది. ప్రణాళిక సంఘంలో సభ్యుడుగా ఉంటున్న శ్రీ శ్రీమన్నారాయన్‌ను నేపాల్‌కు రాయబారిగా వేశారు. అందు చేత రెండవ ఖాళీ ఏర్పడ్డది.

ప్రకటించి రష్యాలో జరుగుతున్న దానిని బట్టి మనముకూడా ఆ విధమైన ఏర్పాట్లు చేసుకుంటే బాగుంటుందని తెలియజేశారు. రష్యాలో ప్రతిప్రధాన పరిశ్రమకు వర్గానికి ఒక మంత్రిత్వశాఖ అంటూ ఉంది. ఆ శాఖలను వేరు వేరు మంత్రులు చూస్తూ ఉండటం ఉంది. వీరందరిమీద అజమాయిషీ చేస్తూ ఉండేందుకు "ప్రభువు" లాంటి మంత్రి వేరే ఉంటాడు.అట్లా మనముకూడా చేసుకుంటే బాగుంటుందని శ్రీ మెహతా అభిప్రాయ పడ్డారు.

ఈ అంశాలు చర్చకువచ్చిన అనంతరం, శ్రీ సంజీవరెడ్డి కేంద్ర ఉక్కుమంత్రిత్వశాఖను ఏర్పాటుచేయటం ఆచార్య హుమాయూన్‌కబీర్ కేంద్ర పెట్రోలియం, రసాయనిక పదార్థాలశాఖ ఏర్పడటం, కొందరిలో ఆందోళనకు కారణమైంది. దేశంలో ఏమి జరుగుతోందా ? అని వీరు ఆత్రపడటం మొదలుపెట్టారు. అప్పటికికూడా అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు ఏమిటో ఆలోచించే యత్నం జరుగుతున్నట్లు ఏ మూలా కనిపించటములేదు. మంత్రిమండలి ఉప సంఘాలను పేర్కొనని అంటూ ఉంటారు. ఈ అనటంలోగూడా వస్తువైన కొరవడి ఉంటుంది. కాని ఈ ఉపసంఘాలకు సంబంధించిన మాటలు, సందర్భుద్ధి ఎరిగి అంటున్నట్లు ఉండవు. పైగా వాటికి ఒక ప్రయోజనంకూడా కనిపించదు.

ప్రధానమైన సమస్యల విషయంలో నిర్ణయాలు చేయటానికి నాయకత్వం జంకుతోందంటే అది ఎందుకు అట్లా జరుగుతోందో మనం అర్థంచేసుకోవచ్చు. ఇక్కడ ధైర్యంలేక, సాహసంతోను గూడిన నిర్ణయాలు జరగటం అవసరం. అవి బహుశః ప్రజలకు రుచింపక పోయినా పోవచ్చు. ఇట్లా అని ఆ నిర్ణయాలు చేయకపోతే ఇప్పుడు చేసుకున్న పెద్ద ఎత్తు ప్రణాళికను అమలుజరపటం కష్టమై పోతుంది.

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

"ద.వియత్నాంలో తీవ్ర పరిణామాలుతప్పవు"

అమెరికాకు చైనా హెచ్చరిక:

పెకింగ్, ఫిబ్రవరి 14 : దక్షిణ వియత్నాంలో అమెరికావారు తీవ్ర ఘాతాలను ఎదుర్కొనవలసి వుంటుందని చైనా నేడు అమెరికాను హెచ్చరించింది.

కొరియా యుద్ధంలో నేర్చుకొన్న గుణపాఠాలే తిరిగి అమెరికా నేర్చుకోవలసి ఉంటుందని విదేశీ రాయబారులకు చైనా నేడు అంద జేసిన ఒక పత్రంలో చైనా ప్రభుత్వం హెచ్చరిక చేసింది.

గత గురువారం ఉత్తర వియత్నాం పై అమెరికా చేసిన ప్రతికార దాడులను తీవ్రంగా చైనా ఈ పత్రంలో ఖండించింది.

ఉత్తర దక్షిణ వియత్నాంల మధ్య గల సరిహద్దు రేఖను అమెరికా అతిక్రమించిందనీ, అమెరికా చర్యకు ప్రతికార చర్య తీసుకోవటానికి చైనాకు హక్కు గలదనీ, ఆ పత్రంలో పేర్కొన్నారు. ఇనీవా ఒప్పందాలను కూడా అమెరికా అతిక్రమించిందని చైనా ఆరోపించింది.

"ఇప్పు చేయటానికి మీకొక్కరికే హక్కు ఉన్నదా? ఇతరులకు లేదా?" అని ఆ పత్రంలో చైనా అమెరికాను సూటిగా ప్రశ్నించింది.

"మీరిష్టమైన రీతిగా యుద్ధం జరుగుతుందని అనుకోవద్దు. ఇదివరకే కొరియాలో మీకొక గుణపాఠం నేర్పబడింది. అటువంటిదే మళ్ళీ జరగాలని కోరికగా ఉన్నదా?" అని ఆ పత్రంలో చైనా ప్రభుత్వం పేర్కొన్నది.

ఈ పత్రంలో "సరిహద్దు రేఖ" "సూతన చర్యలు" అనే పదజాలం వాడటంవల్ల, చైనా వారు స్వయంగా వియత్నాంలో జోక్యం కలుగజేసుకొనే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

తాము తీసుకునే చర్యలు ఏ రూపంలో ఉండగలవో చైనా సూచించలేదు. ఇంతవరకు చైనా ఉత్తర వియత్నాంకు వోటిమాట సహాయం మటుకే చేస్తున్నది.

రష్యా ఉత్తర కొరియాల సంసిద్ధత

వియత్నాంలో దురాక్రమణను నిరోధించడానికి రష్యా, ఉత్తర కొరియాలు అంగీకరించాయని సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీ కొసిగిన్ నిన్న చెప్పారు.

ఉత్తర కొరియా రాజధాని ప్యాంగ్యాంగ్‌లో శ్రీ కోసిగిన్ మాట్లాడుతూ, ఉత్తర కొరియన్ నాయకులతో తాను జరిపిన చర్చలలో ఈ అంగీకారం కుదిరినదని తెలిపారు —

సామ్రాజ్యవాదుల సైన్యంకంటే తమ సైన్యమే శ్రేష్ఠమైనదని, విజయం తమదే కాగలదని ఆయన అన్నారు.

రష్యా, చైనాల పొత్తు

శాంతికి విఘాతం కలిగించే విధంగా కవ్వింపు చర్యలు జరిపే సామ్రాజ్యవాద శక్తులకు రష్యా, చైనాల పొత్తు పెద్ద ఆటంకమని సోవియట్ నాయకులు పేర్కొన్నారు.

చైనా, రష్యా మైత్రి ఒప్పందం 15వ వార్షికోత్సవం సందర్భంగా సోవియట్ నాయకులు శ్రీ అనస్తాస్ మికోయాన్, శ్రీ అక్సీ కోసిగిన్, శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్‌లు చైనీస్ నాయకులకు ఒక సందేశాన్ని పంపుతూ సోషలిజం, కమ్యూనిజం విజయానికి అవసరమైన శాంతియుత పరిస్థితులను నెలకొల్పడంలో ఒప్పందం ఒక సాధనంగా ఉపయోగపడడం కొనసాగగలదని ఆశిస్తున్నారున్నారు.

చైనీస్ నాయకులుకూడా రష్యాకు ఒక సందేశాన్ని పంపుతూ, ప్రపంచమంతటా అమెరికా సామ్రాజ్యవాదాన్ని అణచివేయడానికి రష్యా చైనాలమధ్య సమైక్యం అవసరమని అన్నారు.

గ్రోమికోలో బ్రిటిష్‌మంత్రి చర్చలు

బ్రిటిష్ విదేశాంగశాఖ సహాయమంత్రి శ్రీ జార్జి థామ్సన్ రేపు సోమవారంనాడు సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రి గ్రోమికోను కలుసుకొన్నప్పుడు వియత్నాం సంక్షోభాన్ని గురించి చర్చిస్తారు.

న్యూయార్క్‌లో వియత్నాం స్వాతంత్ర్య సాధన సంఘం

దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టులతో పోరాడే నిమిత్తం కార్యకర్తలను సమీకరించడానికి న్యూయార్క్‌లో స్వాతంత్ర్య సాధన సంఘాన్ని ఏర్పాటుచేసినట్లు కాథోలిక్-వ్యతిరేక వర్గం ప్రకటించింది.

లారీ ప్రమాదంలో బాటసారుల దుర్మరణం

ఎర్నాకులం, ఫిబ్రవరి 14 : ఎర్నాకులం, విరిగోటపేల మధ్యగల ట్రంకురోడ్డుపై జరిగిన ఒక బస్సు ప్రమాదంలో 14, 15 ఏండ్ల వయస్సుగల యిద్దరు విద్యార్థులు మరణించారు.

సరకులతో నిండుగా వున్న ఒక లారీకంటే ముందుగా పోవటానికి వెనుకనుంచి వస్తున్న జీపు ప్రయత్నించటంలో యీ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే ఒకరు, ఆసుపత్రిలో మరొకరు మరణించారు.

ఆ విద్యార్థులు లిద్దరు తమ పాఠశాలలో జరిగిన వార్షికోత్సవాలకు హాజరై తిరిగి వస్తున్నారు.

హిందీ వ్యతిరేకోద్యమ అవశేషాలు

పరిస్థితి ప్రశాంతంగా వున్నట్లు వార్తలు

మధురై, ఫిబ్రవరి 14 : మరొక రెండు శవాలు దొరకటంతో గుడలూరులో పోలీసు కాల్పులవలన చనిపోయినవారి సంఖ్య అయిదుకు పెరిగింది. ఇవిగాక మరో రెండు పోలీసు శవాలు కూడ దొరికినవి. ఈ రెండు పోలీసులశవాలు యిళ్ళలోనే దొరికినవని అధికారులు చెబుతున్నారు.

రామనాడు జిల్లాకలెక్టరు విలేకరులతో మాట్లాడుతూ యీజిల్లాలో అల్లరులు లేక ప్రశాంతంగానే వున్నదని చెప్పారు. త్రివేంద్రంనుండి తెప్పించిన అదనపు గూర్కా బలాలు అనుకోని సంఘటనలు ఏర్పడితే ఎదుర్కొనటానికేనని ఆయన అన్నారు.

రహదార్లనూ, రైల్వే పట్టాలనూ పోలీసులు యింకా కావలా కాస్తూనే వున్నారు.

తంజావూరులో

తంజావూరు, ఫిబ్రవరి 14 : హిందీ వ్యతిరేకోద్యమం వలన రైళ్ళు రాకపోకలకు ఆటంకం కలగటంవలన గత శుక్రవారంనుండి యిక్కడి ప్రజలకు వార్తాపత్రికలుగాని, ఉత్తరాలుకాని అందటంలేదు.

తంజావూరు స్టేషనుగుండా వెళ్ళిన మొదటి రైలు 'జనతా ప్యాసింజరు' యిందులో వార్తాపత్రికలుకాని ఉత్తరాలుకానిరాలేదు.

ముఖ్యమంత్రి ఆరోపణ డి. ఎం. కె ఖండన

మద్రాసు, ఫిబ్రవరి 14 : హిందీ వ్యతిరేకోద్యమ సందర్భంలో జరిగిన అల్లరులకు డి. ఎం. కె. పార్టీ పూర్తిమద్దతు వున్నదని నిన్న ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం చేసిన ఆరోపణను, డి. ఎమ్. కె. పార్టీ అర్గనైజింగ్ కార్యదర్శి, శాసన పరిషత్ సభ్యుడైన శ్రీ ఎన్. వి. నటరాజన్ ఖండించారు.

పోలీసు కాల్పులలో మరణించిన వ్యక్తులలో ఒకరు డి. ఎమ్. కె. పార్టీ సభ్యుడని ముఖ్యమంత్రి నిన్న ప్రకటించారు. తిరువత్తియూర్‌లో రైళ్ళకు నిప్పుంటించ ప్రయత్నించినవారిపై జరిపిన కాల్పులలో మరణించిన వ్యక్తులలో ఒకడు డి. ఎం. కె. పార్టీ సభ్యుడని, దీనినిబట్టి ఆ పార్టీకి యీ అల్లరులను ప్రోత్సహించటంలో భాగముందని ముఖ్యమంత్రి పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆరోపించారు.

శ్రీ నటరాజన్ తమ ప్రకటనలో యిట్లా పేర్కొన్నారు : "కాల్పులలో మరణించిన ఆ వ్యక్తి మా పార్టీ సభ్యుడు కాదని తిరువత్తియూర్ పార్టీ యూనిట్‌నుండి నాకు అధికార పూర్వకంగా సమాచారం అందింది. ముఖ్యమంత్రి ప్రకటనపై ప్రజలలో కలిగిన అపోహలను తొలగించటానికే నేనీ ప్రకటన చేస్తున్నాను."

** దినఫలం **

16-2-1965 మంగళ వారం

శక సం॥ 1886 మాఘ బహు 27

మేషం :

(అశ్వి, భర, కృ 1 పా)

మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలించడంవలన వ్యాపారంలో ఆదాయం పెరగగల సూచనలు ఉన్నాయి. భారీఎత్తున చేసే వ్యాపారాల్లో అనుకూల వార్తలను వింటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. అశ్విని నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు.

వృషభం :

(కృ 2 3, 4 పా, రోహి మృ 1, 2 పా)

ఇతరుల కోసం ఏ ప్రయత్నం చేసినా నలుపుగా పెరవేరుతుంది గాని మీ స్వంత వ్యవహారాల్లో కొన్ని చికాకులను ఎదుర్కోవలసి వస్తుంది. సాంఘిక కార్యక్రమాల్లో బాధ్యతలతోపాటు గౌరవం కూడా పెరుగుతుంది. రోహిణీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

(మృ 3, 4పా, ఆర్ద్ర, పున 1,2,3, పా)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరి తీరుతాయి వృత్తిలో ప్రయాణం ద్వారా కార్య సాధన చేయగలరు. రాజకీయ వ్యవహారాల్లో సూతనాధ్యమాలు అంత ప్రోత్సాహకరంగా ఉండవు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలినవారి కంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

(పున 4 పా పుష్య, ఆశ్లే)

రావలసిన డబ్బు సమయానికి అందడం వలన మిగిలిన కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. వ్యాపారంలో ప్రయోజనం కల పరిచయాలు లభిస్తాయి. కుటుంబ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆశ్లేషా నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే అనుకూలంగా ఉంటుంది.

సింహం

(మఘ, పుబ, ఉత్త ర 1 పా)

వృత్తి వ్యాపారాలో మీ కార్యక్రమాలకు ఏర్పడిన అవరోధాలు తొలగి పోతాయి. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలుమాత్రం ఇంకా నెరవేరక పోవచ్చును. ఉభ మూలంగా ధనవ్యయం జరుగుతుంది. మఘ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కన్య :

(ఉత్త ర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2పా)

ఇంతవరకు వ్యాపారంలో మీకు అనుకూలంగా ఉన్నవారే ఇప్పుడు మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలి చేయడం మంచిది. సాటివారితో కలహ ప్రసంగం రావచ్చును. హస్త నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే జాగత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

(చిత్ర 3,4 పా, స్వాతి, విశా 1, 2, 3 పా)

వృత్తి వ్యాపారాల్లో మీరు ఇదివరకు ప్రారంభించిన వ్యవహారాలను ఇప్పుడు పూర్తి చేయగలరు. పాపనములతో కూడిన వ్యవహారాలు కూడా కొంతవరకు లాభిస్తాయి. బంధువుల వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. స్వాతి నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

వృశ్చికం :

(విశా 4 పా, అనూ జ్యే)

ఆర్థిక వ్యవహారాల్లో అనుకోని మార్పులు వస్తాయి.రావలసిన డబ్బు మీద ఆధారపడి సూతన వ్యవహారాలు ప్రారంభించడం మంచిది కాదు. ఉద్యోగంలో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభిస్తాయి. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు: మిగిలినవారికంటే బాగావుంటుంది

ధనుస్సు :

(మూల, పూష, ఉత్త 1 పా)

వృత్తి వ్యాపారాల్లో మీకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలకంటే మీరు స్వంతంగా చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అలంకార వస్తువులు కొంటారు. మూలా నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండక పోవచ్చును.

మకరం :

(ఉత్త 2,3, 4 పా, ధని 1,2పా)

రావలసిన డబ్బు సమయానికి అందక పోవడంవలన లాభం రావలసిన వ్యవహారాలను కూడా వదలి వేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రయాణాల్లో ప్రయాస కలుగుతుంది. అనారోగ్యసూచనలు ఉన్నాయి.

"న్యాయవాదులు ఉన్నత ప్రమాణాలు నెలకొల్పాలి"

కొవ్వూరు న్యాయవాదులసంఘం స్వర్ణోత్సవంలో శ్రీ పి. జగన్మోహనరెడ్డి ఉద్బోధ

కొవ్వూరు, ఫిబ్రవరి 15:

న్యాయవాదులు ఉన్నత నైతిక ప్రమాణాలు నెలకొల్పాలని, నిర్భయంగా వాదించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. జగన్మోహన్‌రెడ్డి ఇక్కడి న్యాయవాదుల సంఘం స్వర్ణోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ ఉద్బోధించారు.

ఒక వ్యక్తి లేదా సంస్థ జీవితంలో 50 ఏండ్లు గడవడం ప్రముఖమైన విషయమని శ్రీ జగన్మోహనరెడ్డి చెప్పారు. బ్రిటిష్ వారినుంచి మనం సంక్రమించ కేసుకొన్న న్యాయ నిర్వహణ వ్యవస్థ ఉత్తమమైనదని ఆయన అన్నారు. స్వతంత్ర న్యాయ వ్యవస్థ ఉన్నతకాలం ఈ పద్ధతి ఉండగలదని శ్రీ జగన్మోహనరెడ్డి వివరించారు.

వ్యాయవాది తాను వకాల్తా తీసుకున్నవారి పట్ల చిత్తశుద్ధితో, నిర్భయంగాను, స్వతంత్రంగాను వ్యవహరించి న్యాయం చేకూర్చడం ధర్మమని శ్రీ జగన్మోహనరెడ్డి ఉద్బోధించారు. వ్యాయవాది చెప్పేదానిలోను చేసే దానిలోను చిత్తశుద్ధి అవసరమని విధిని నిర్వహణలో ఈ రెండు కర్తవ్యాలను విస్మరించరాదన్నారు.

ధైర్యంగా వాదించడమంటే అక్షింలంగా ఇష్టంవచ్చినట్లు వాగడం కాదని శ్రీ జగన్మోహనరెడ్డి గుర్తు చేశారు.

న్యాయవాది తన కేసును ఉదాత్తంగా, సమర్థించుకోవాలని న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. న్యాయవాదులకు తగు శిక్షణ లేనందువల్ల కొంతమంది కేసులు సరిగా వాదించుకోవలేక పోవడం తాను చూశానని, దానితో కోర్టులలో వివాదాలు ఉత్పన్నమవుతున్నాయనీ, అలా జరగకుండా చూచుకొనవచ్చునని శ్రీ జగన్మోహనరెడ్డి వివరించారు.

మనదేశంవంటి పేద దేశంలో సొలిసిటర్ పద్ధతి అమలు చేయడానికి వీలులేక పోతున్నదని ఆయన అన్నారు.

కొత్తగా 1961 న్యాయవాదుల చట్టం కింద వెలకొల్పబడిన న్యాయవాదుల సంఘాలు తగినటువంటి నైతిక నిబంధనావళిని రూపొందించి యువ న్యాయ వాదులను సుశిక్షితులను చేయడమేగాక, సంఘసభ్యులను ఆదర్శప్రాయులుగా చేయాలని శ్రీ జగన్మోహనరెడ్డి వక్కాణించారు.

న్యాయవాదవృత్తులో ఉన్న పోటీ దృష్ట్యా తన న్యాయవాది సరిగా వాదించలేకపోయారనే భావన వకాల్తాదారులో కలగడం సహజమేనని ఆయన అన్నారు.

న్యాయమూర్తులు, న్యాయవాదులువలె మనుషులేనని, కేసులు విచారణచేసే న్యాయమూర్తులు ఆ విషయం గుర్తించాలని శ్రీ జగన్మోహనరెడ్డి చెప్పారు. న్యాయాధీశులు నైతికంగా నిష్పక్షపాతంగా, కోపోద్రిక్తంగానూ మాట్లాడడం అభ్యంతరకరమేనని అన్నారు.

న్యాయమూర్తిగాని, న్యాయాధికారి గాని తీర్పు ఏ విధంగా చెబుతారనే విషయమై అభిప్రాయం ఏర్పరచుకోవడం న్యాయవాదులకు తగదని శ్రీ జగన్మోహనరెడ్డి చెప్పారు.

న్యాయ కళాశాలలో ఎక్కువమంది విద్యార్థులను చేర్చుకోవడంవల్ల శ్రీ జగన్మోహనరెడ్డి మనుముఖత వ్యక్తపరిచారు.

న్యాయ కళాశాలలో శాస్త్రీయ పరికరాలు అవసరంలేనందున ఎక్కువమందిని చేర్చుకొనే విషయంలో ఇబ్బంది ఏర్పడటం లేదని శ్రీ జగన్మోహనరెడ్డి వివరించారు. సాయంకళాశాలలో న్యాయశాస్త్ర డిగ్రీ వ్యవధి మూడేండ్లు ఉండాలనే సూచనను ఆయన అంగీకరించారు.

కోర్టులు వారానికి ఆరురోజులుగాక అయిదు రోజులు పనిచేయాలనే సూచనతో శ్రీ జగన్మోహనరెడ్డి ఏకీభవించారు. సామర్థ్యం పెంపుదలకు అది దోహదం చేయగలదని చెప్పారు. ఈ పనిచేసే రోజులు నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి మాత్రమే గలదని ఆయన స్పష్టంచేశారు.

కొవ్వూరు న్యాయవాదుల సంఘానికి శ్రీ జగన్మోహనరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీ కె. వి. రమణరావు ఆహ్వానితులను పుష్పమాలాలంకృతులను చేశారు. శ్రీ కె. వెంకటరాయుడు శుభసందేశాలు చదివారు.

శ్రీ సి. హెచ్. ఎల్. వి. రమణరావు అధ్యక్షోపన్యాసం చేశారు.

శ్రీ ఎ. ఎస్. ఎస్. సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు.

జిల్లా న్యాయవాదుల సమాఖ్య సమావేశం

పశ్చిమ గోదావరిజిల్లా న్యాయవాదుల సమాఖ్య సంచమ వార్షికోత్సవం కూడ ఈ సందర్భంలో ఇక్కడ జరిగింది. కార్యదర్శి శ్రీ సి. ఎల్. వి. సోమయాజులు నివేదిక సమర్పించారు.

అహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. సూర్యనారాయణ స్వాగత ప్రసంగంచేశారు. శ్రీ పి. విశర్మ వందనసమర్పణ చేశారు.

న్యాయవాదుల సంఘం సభ్యులు "ఒపెరా" ఇంగ్లీషు నాటకం "నాలుగిళ్ల చావడి" తెలుగు నాటకం ప్రదర్శించారు.

తీర్మానాలు

ఎట్టి జాప్యంలేకుండా ధవళేశ్వరం వద్ద ఒరజు వెంటనే నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ న్యాయవాదుల సమాఖ్య తీర్మానించింది.

హిందీయేతరప్రాంతాలప్రజలుస్వచ్ఛందంగా అంగీకరించేవరకు, అధికార భాషగా ఇంగ్లీషు కూడా కొనసాగించాలని, ఆ మేరకు రాజ్యాంగాన్ని సవరించాలని, ఆ మేరకు రాష్ట్రపతి ఆదేశాలు జారీచేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాజమండ్రివద్ద గోదావరిపై రోడ్డు కమ్ రైలువంతెన, నిర్మాణ నత్వరమే చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని అర్థించారు.

ప్రాథమిక హక్కుల రక్షణకు పౌరులు కోర్టులకు వెళ్లడానికి వీలుగా 1964లో సుప్రీంకోర్టు వెలిబుచ్చిన అభిప్రాయాన్ని ప్రభుత్వం గౌరవించాలని కోరారు.

ఇండియన్ సివిల్ సర్వీసులను సివిల్ కోర్టులకు అప్పగించడానికి రాష్ట్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయంవల్ల పూర్వం వెలిబుచ్చిన అభిప్రాయాన్ని వెలిబుచ్చి, ఎట్టి విలంబన చేయకుండా ఈ మేరకు తగిన శాసనం చేయాలని కోరారు.

ఐ. ఎ. ఎస్, ఐ. పి. ఎస్. వలె అఖిలభారత జ్యుడిషియల్ సర్వీసుకూడా ప్రారంభించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

నూతన కార్యవర్గం

1965—66 సంవత్సరానికి ఈ దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు సి. హెచ్. ఎల్. వి. రమణరావు (అధ్యక్షుడు) ఎన్. కె. వి. కృష్ణావతారం, టి. జగన్నాథరావు (ఉపాధ్యక్షులు) సి. హెచ్. వి. సోమయాజులు ((ప్రధాన కార్యదర్శి) ఎన్. మాధవరావు, కె. భీమరాజు (సంయుక్త కార్యదర్శులు)కుమారి కె. వి. శాంతమ్మక్క శ్రీమతి వై. భానుమతి, కుమారి ఎ. ఈశ్వరి, శ్రీయుతులు టి. రామచంద్రరావు, ఎం. నరసింహారావు, సి. ఎస్. ప్రకాశరావు, ఎ. వెంకటరాయుడు, ఎల్. సూర్యనారాయణ, పి. సుబ్బారావు, ఎం. రామలింగరాజు, జి. కె. సత్యం (సభ్యులు). (స్వ. వి.)

ఒంగోలు న్యాయవాదుల సంఘం కార్యవర్గం ఎన్నిక

ఒంగోలు, ఫిబ్రవరి 15: స్థానిక న్యాయవాదుల సంఘం కార్యవర్గానికి ఈ దిగువవారు ఏకగ్రీవంగా ఎన్నికయినారు:

శ్రీయుతులు ఎన్. వి. సుబ్బారావు (అధ్యక్షుడు) సి.వెంకటేశ్వర్లు (కార్యదర్శి) కె.పట్టాభిరామారావు (లైబ్రరియన్.)

ఆర్. హనుమంతరావు, ఇ. ఎన్. శాకూర్ సింగ్, (కార్యవర్గ సభ్యులు.)

లారీ డ్రైవర్‌కు జైలుశిక్ష

నిర్లక్ష్యంగాను, వేగంగాను లారీ నడిపి డ్రైవరు మృతికి కారకుడైన ఆర్. నుంకన్న అనే లారీ డ్రైవర్‌కు ఆరునెలలు కఠిన కారాగారవాస శిక్ష విధిస్తూ స్థానిక అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ తీర్పు చెప్పారు.

(శ్రీ ఆర్. ధనుంజయరావు(ఒంగోలు రెండవ ఎ. పి. పి.) ప్రాసిక్యూషన్ నిర్వహించారు. శ్రీ జి. సత్యనారాయణ ముద్దాయి తరపున వాదించారు. (స్వ.వి.)

కాశ్మీర్ ప్రజల అభిమతం

విజయవాడలో ప్రతినిధుల వెల్లడి

విజయవాడ, ఫిబ్రవరి 15: ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించి, పంచాయితీ రాజ్ సద్భావనలను గమనించవచ్చిన ఐదుగురు సభ్యులు గల జమ్మూ-కాశ్మీర్ ప్రతినిధివర్గం నేడు విశాఖపట్నానికు వచ్చారు. జమ్మూ-కాశ్మీర్ లోని ప్రజలలో ఎక్కువమంది భారత దేశంలో చేరడానికే ఇష్టపడుతున్నారని తమ పర్యటన వారితో చెప్పారు.

అక్కడ సాదిక్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొంటున్నదని కూడా ఈ ప్రతినిధి వర్గం ఈ సందర్భంలో పేర్కొన్నారు.

ఒక ప్రశ్నకు సమాధానంగా జమ్మూ-కాశ్మీర్‌లో భారత్ జూనియన్‌లో అంతర్భాగాలే గనుక ప్రజాభిప్రాయ సేకరణమనే ప్రసక్తే లేదని ఒక ప్రతినిధి అన్నారు.

—:o:—

ద్రోణాచలం ఉపఎన్నిక

కాంగ్రెస్ అభ్యర్థికి ఇప్పటివరకు మెజారిటీ ఉన్నస్థితి

హైదరాబాద్, ఫిబ్రవరి 15—రాష్ట్రశాసన సభకు ద్రోణాచలం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ రామకృష్ణారెడ్డికి ఈ మధ్యాహ్నం 3 గంటల వరకు వోట్ల లెక్కింపు ఫలితంగా 8,505 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ వెంకటస్వామికు 2233 వోట్లు వచ్చినట్లు తెలుస్తున్నది.

ఇంకా 53 పెట్టెలలో వున్న వోట్లు లెక్కపెట్ట వలసివుంది.

ట్రాక్టరుబోల్తా:ముగ్గురి మృతి: తొమ్మిది మందికి గాయాలు

ఆరుగొలనువద్ద దుర్ఘటన

విజయవాడ, ఫిబ్రవరి 15: ఇక్కడికి 32 మైళ్ల దూరంలో ఉన్న ఆరుగొలను హనుమాన్ జంక్షన్‌ల మధ్య నిన్నటిరోజు ఒక ట్రాక్టరు బోల్తాపడి అందులో ప్రయాణం చేస్తున్న వారిలో ముగ్గురు వెంటనే చనిపోయినట్లు తెలుస్తున్నది. మరి 9 మందికి గాయాలు తగిలాయి.

నిన్న ఉదయం 11 గంటలకు ఈ సంఘటన జరిగింది. ట్రాక్టరుకు తగిలించే ట్రయిలర్‌లో 32 మంది కూలీలు పొలాల నుండి గుడివాడకు పోతున్నారు. బ్రిగెడు రోడ్డు కు అడ్డంగా పరుగెత్తటంతో ట్రాక్టరు ట్రయిలర్‌తో సహా బోల్తాపడింది. కొంచెం ఎక్కువ గాయాలు తగిలిన వారిని ఏలూరు ఆస్పత్రిలోను, మిగతా గాయపడ వారిని గుడివాడ ఆస్పత్రిలోను చేర్చారు. వీరవల్లి పోలీసుస్టేషన్ వారు కేసు రిజిస్టరు చేశారు. విజయవాడ తాలూకా పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ ఇ. గోవిందరాజులు దర్యాప్తు చేయటానికి వెళ్లారు.

—:o:—

'పెనమలూరులో ప్రత్యేక పోలీసుదళం కాపలా'

విజయవాడ, ఫిబ్రవరి 15: ఇక్కడికి 12 మైళ్ల దూరంలో ఉన్న పెనమలూరు గ్రామంలో రెండు పక్షాల మధ్య నిన్న ఉదయం 8—30 గంటలకు జరిగిన కొట్లాటలో పోలీసు వారు రెండు పక్షాలకు చెందిన వారిపై కేసు రిజిస్టరు చేశారు. అటు 6 గురికి ఇటు 6 గురికి గాయాలు తగిలాయి. వారందరిని ఇక్కడ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. వారు ఇప్పుడు కోలుకొంటున్నట్లు వార్త లందాయి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇంతవరకు అరెస్టులు జరగలేదు.

ఇక ముందు కొట్లాట జరగకుండా విజయవాడ తాలూకా పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు అక్కడ ఒక ప్రత్యేక పోలీసు దళాన్ని నియమించారు.

బార్ కౌన్సిల్ ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15: ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌కు ఈ క్రింది ఇరవై మంది ఎన్నికయినట్లు నేడు ప్రకటించబడింది. ఈ ఎన్నికలు ఈనెల 1వ జరిగాయి. నిన్నటి నుంచి వోట్ల లెక్కింపు జరిగింది.

శ్రీయుతులు పి. శివశంకర్, ఎన్. మూలకొండారెడ్డి, గోగినేని రాధాకృష్ణారావు, పి. సుందరరామిరెడ్డి, ఆర్. వి. రమణరావు, అల్లాడి కుప్పుస్వామి, ఎం. శ్రీనివాసరెడ్డి, ఎన్. వెంకటరెడ్డి, ఎన్. రాజేశ్వరరావు, మహమ్మద్ యూనిస్‌నసీమ్, ఎ. రామువీర్, ఇ. ఎల్లారెడ్డి, వై. జి. కృష్ణమూర్తి, జి. రామానుజరావుయాదు (వీరంతా హైదరాబాదుకు చెందిన వారు), పోలిశెట్టి రామచంద్రరావు, ఎం. రామమోహనరావు (సింధ్రాబాదు) వి. రమేష్‌చంద్ర (విశాఖపట్టణం) ఎన్. వి. ఎల్. నరసింహారావు (గుంటూరు), ఎం. డి. వై. రమణమూర్తి (కర్నూలు), సి. హెచ్. శివరామయ్యచౌదరి (తెనాలి).

ఒరిస్సా శాసనసభపార్టీ నాయకత్వానికి పోటీ

తిరుగుబాటుదారుల హెచ్చరిక

భువనేశ్వర్, ఫిబ్రవరి 15:

ఒరిస్సా కాంగ్రెస్‌లోని మంత్రివర్గ సహచరులు ప్రస్తుత ప్రభుత్వంలోని మంత్రులయిన శ్రీ నీలమణి రౌత్రాయ్‌ని గాని శ్రీ సదాశివ త్రిపాఠీని గాని తమ అభ్యర్థిగా నిలబెట్టినట్లయితే కాంగ్రెస్ శాసనసభా పక్షం నాయకత్వానికి పోటీ వుండగలదని తిరుగుబాటు వర్గంలోని ప్రముఖ సభ్యుడు శ్రీ పవిత్రమోహన్ ప్రధాన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

కాంగ్రెస్ శాసనసభా పక్షం నాయకత్వానికి శ్రీ రవుత్రాయ్‌గాని, శ్రీ త్రిపాఠిగాని "ఏకగ్రీవంగా" ఎన్నికకాగలరని ఢిల్లీలో ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి బిజూ పట్నాయక్ చేసిన ప్రకటనపైన ప్రధాన్ వ్యాఖ్యానిస్తూ, తన మిత్రులు కోరినట్లయితే నాయకత్వానికి తాను పోటీ చేయగలనని చెప్పారు.

శ్రీ బిరేన్‌మిత్రా స్థానే నాయకుని ఎన్నుకొనడానికి ఒరిస్సా కాంగ్రెస్ శాసన సభా పక్షం ఫిబ్రవరి 19 వ తేదీన ఇక్కడ సమావేశమవుతుంది.

శ్రీ రవుత్రాయ్, శ్రీ త్రిపాఠిల స్థానే పోటీ చేయాలని "తిరుగుబాటు దారులు" ఎందుకు అనుకుంటున్నారని అడుగగా ఆ ఇద్దరు మంత్రివర్గ పక్షానికి చెందిన వారేనని, శ్రీ బిజూ పట్నాయక్, శ్రీ బిరేన్ మిత్రాలు సూచించిన ఏ వ్యక్తినైనా నాయకునిగాఎన్నుకొన్నట్లయితే రాష్ట్రంలోనివర్తిస్తున్న రాజకీయంగాను, పరిపాలన విషయంలోనూ ఏ మార్పూ తెరుగుపడదని తాము అభిప్రాయపడుతున్నామని ఆయన సమాధానమిచ్చారు.

కాగా పరిస్థితి మరింత క్లిష్టంగా మారగలదని ఆయన అన్నారు.

ఉభయ వర్గాలకు సమ్మతమైన నాయకుని ఎన్నుకొనడంలో తోడ్పడ వలసిందిగా కాంగ్రెస్ అధిష్ఠాన వర్గాన్ని తాము కోరామని నాయకుని ఎన్నుకొనే బాధ్యతను అధిష్ఠాన వర్గం రాష్ట్ర శాసన సభా పక్షానికే వదలి వేసినట్లయితే ఇష్టం వచ్చిన వారిని ఎన్నుకొనే అవకాశం తమకు ఉన్నదని ఆయన ఆయన చెప్పారు.

అధిష్ఠాన వర్గం, కాంగ్రెస్ శాసన సభా పక్షానికి తన సలహాను ఇవ్వగలదని తాము ఇప్పటికీ ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

1963 లో కాంగ్రెస్ శాసన సభా పక్షం నాయకత్వానికి పోటీ జరిగినప్పుడు శ్రీ ప్రధాన్, శ్రీ బిరేన్‌మిత్రాపై పోటీ చేసి ఓడిపోయారు. ఆయనకు అప్పుడు 15 ఓట్లు వచ్చాయి. శ్రీ మిత్రాకు 67 ఓట్లు లభించాయి.

—:o:—

డాక్టర్ నరికర్ హైదరాబాద్ రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 15: భూమ్యాకర్షణపై నూతన సిద్ధాంతాన్ని కనుగొన్న డాక్టర్ జి. వి. నారికర్ బొంబాయినుంచి వచ్చే గురువారంనాడు ఇక్కడికి విమానంలో వస్తారని తెలిసింది.

భావే త్రైసూత్రపథకం: ముఖ్యమంత్రులసమ్మతి

నిరశనవ్రత విరమణపై నేడే నిర్ణయం

పౌనార్‌వార్, ఫిబ్రవరి 15:

అధికారభాషా సమస్య పరిష్కారానికై ఆచార్య వినోబా భావే సూచించిన త్రైసూత్రి విధానానికి అన్నిరాష్ట్రాల ముఖ్య మంత్రులు సమ్మతించారు.

నిన్నరాత్రి తెల్లవారుజామున ట్రంక్ టెలిఫోన్ ద్వారా అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులలోను సంప్రదించి ఆచార్యభావే "త్రైసూత్రి విధానానికి" వారి ఆమోదాన్ని కేంద్ర హోంమంత్రి శ్రీ నందా పొందారు.

నిరశన వ్రతాన్ని విరమించే నిర్ణయం గైకొనడానికి ముందు, మద్రాస్ రాష్ట్రంలోని పరిణామాలలు మరో రోజుపాటు గమనించి మాదాలని సంకల్పించినట్లు ఆచార్య వినోబాభావే కేంద్ర హోయాంగ మంత్రి శ్రీ నందాకు తెలిపారు.

అధికార భాషా సమస్యపై మద్రాసు రాష్ట్రంలో చెలరేగిన దౌర్జన్యకాండవల్ల కలిగిన మనోవ్యాకులత కారణంగా నిరశన దీక్షను ఆచార్య వినోబా గత శుక్రవారంనాడు ప్రారంభించారు.

కేంద్రమంత్రి శ్రీ నందాతో నిన్న సాయంత్రం, నేడు ప్రాతః కాలాన మొత్తం మూడు గంటల సేపు ఆచార్య వినోబాభావే చర్చించారు.

"కల్లోలిత ప్రాంతాలలో ప్రశాంతి నెలకొన్నదని రూఢీ చేసుకునేందుకు రేపు ఉదయం రేడియో వార్తల ప్రసారాన్ని వినేవరకు, పత్రికలను చూచేవరకు వేచి ఉంటాను. నిరశన దీక్షను విరమించడమూ, కొనసాగించడమూ అనే విషయం ఆమోదిత నిర్ణయించు కొంటాను" అని చర్చల సమాప్తి సమయంలో శ్రీ నందాకు ఆచార్య వినోబా తెలిపారు.

ప్రధానమంత్రితో, అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులతో, కాంగ్రెస్ అధ్యక్షుడితో ట్రంకు టెలిఫోను ద్వారాను, కొన్ని సందర్భాలలో వైర్‌లెస్‌ద్వారాను సంప్రదించడంలో నిన్న రాత్రి అంతా శ్రీ నందా నిద్ర లేకుండానే గడిపారు.

అధికార భాషా సమస్య పరిష్కారానికై ఆచార్య వినోబాజీ ప్రతిపాదించిన త్రైసూత్ర పథకానికి అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రుల ఆమోదాన్ని తాను పొందినట్లు శ్రీ నందా తెలిపారు. తాని విషయం ఆచార్య వినోబాకు తెలియజేశానని శ్రీ నందా అన్నారు. భాషా సమస్యపై త్రైసూత్ర పథకాన్ని ఆమోదిస్తున్నట్లుగా టెలిగ్రాములద్వారా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆచార్య వినోబాభావేకు ధృవపరచగలరని శ్రీ నందా వివరించారు.

ఆచార్య వినోబాభావే సూచించిన పరిష్కార మార్గం దిగువ పేర్కొన్న మూడు అంశాలలో కూడి ఉన్నది: (1) భాషా సమస్య పరిష్కారానికై దౌర్జన్యానికి పూనుకోరాదు. (2) హిందీయేతర భాషా వర్గాల వారిపై హిందీని బలవంతంగా రుద్దరాదు. (3) అలాగే హిందీ భాష మాట్లాడేవారిపై ఇంగ్లీషును నిర్బంధంగా రుద్దరాదు.

ఆచార్య వినోబాభావే చేత నిరశనవ్రతాన్ని విరమింపచేయవలసిందని శ్రీ శాస్త్రి కోరగా శ్రీ నందా నిన్నటి రోజున పౌనార్‌కు వచ్చారు.

తాను సూచించిన త్రైసూత్ర పద్ధతికి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమ్మతించారన్న విషయాన్ని ఆచార్య భావేకు నేడు ఉదయం తెలియజేయగా మరికొంత కాలం పాటు వేచి ఉండి పరిస్థితిని గమనించదలచినట్లు ఆయన అన్నారు.

మరో రోజుపాటు పరిస్థితిని గమనించిన అనంతరం ఆయన నిరాహారదీక్ష విరమించగలరనే నూరదన్నా ఇప్పుడు వ్యక్తమవుతున్నది అని శ్రీ నందా అన్నారు.

మద్రాసు సమీపంలోని తిరుత్తనిలో రాష్ట్ర పతి డాక్టర్ రాధాకృష్ణన్ పూర్వాహ్నంనాటి గృహంపై హిందీ వ్యతిరేక ప్రదర్శకులు దాడి జరిపి ధ్వంసం చేశారన్న వార్తను శ్రీ నందా గమనించారు.

బాలబాలికల మధ్య విద్యావ్యత్యాసం

4 వ ప్రణాళిక ఆఖరుకైనా తొలగించాలని చాగ్లా హెచ్చరిక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: విద్యారంగంలో నేడు బాల, బాలికల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని సాధ్యమైనంత త్వరలో—కనీసం చతుర్థ ప్రణాళిక ఆఖరు నాటికయినా—తొలిగించాలని కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం సి చాగ్లా హెచ్చరించారు.

మహిళా విద్య జాతీయ మండలి పన్నెండవ సమావేశాన్ని నేడిక్కడ శ్రీ చాగ్లా ప్రారంభిస్తూ విద్యారంగంలో మహిళలు వెనుకబడి ఉన్నందుకాలని సంఘమూ నిజమైన అభివృద్ధిని సాధించలేదన్నారు.

"దేశంలో స్త్రీ విద్యకు ప్రోత్సాహం ఇచ్చే ఉద్దేశంతో దీనికి సంబంధించి వీలయినన్ని ఎక్కువ పథకాలను కేంద్ర విద్యాశాఖ ద్వారా అమలు చేయాలని కృషిచేస్తున్నాను" అన్నారాయన.

'అధికారభాషాచట్టం సవరణ చాలు'

నెహ్రూ హామీల అమలుపై ఢిల్లీలో కొన్ని వర్గాల భావం

బెంగుళూరు, ఫిబ్రవరి 15:

భాషా సమస్య విషయమై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నదనీ, ఈ విషయంలో అవసరమైతే అధికార భాషా శాసనాన్ని సవరించవచ్చునని ఢిల్లీలోని కొన్ని వర్గాలవారు భావిస్తున్నారనీ మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడిక్కడి ఒక గోష్ఠిలో తెలియజేశారు.

శ్రీ నిజలింగప్ప గత రాత్రే ఢిల్లీ నుంచి తిరిగి వచ్చారు. ఆయన ఇంకా ఇలా చెప్పారు:

"శ్రీ నెహ్రూ ఇచ్చిన హామీలను. ఆయన అభిప్రాయాలను అమలు చేయడానికి రాజ్యాంగాన్ని సవరించవలసిన పనిలేదనే నా ఉద్దేశ్యం. అవసరమైతే అధికార భాషా చట్టాన్ని సవరించవచ్చు. ఢిల్లీ లోని కొన్ని వర్గాల వారి అభిప్రాయం ఇదే మాదిరిగా ఉంది.

"ఈ విషయం అంతా కేంద్ర ప్రభుత్వం దృష్టిలో ఉంది. వారు దీనికి తగిన ప్రాధాన్యత ఇచ్చి, తీవ్రంగా పరిశీలిస్తున్నారు."

నెహ్రూ సమాధికి ఇంగ్లీషు గులాబీలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15: ప్రత్యేకంగా నెహ్రూ సమాధియైన శాంతివనంలో పాతేందుకు ఇంగ్లాండునించి, బహుమానంగా వచ్చిన పన్నెండు గులాబీ పొదలను శ్రీమతి ఇందిరాగాంధి స్వీకరించారు.

ప్రత్యేకంగా నెహ్రూ సమాధిదగ్గర నాటేందుకు, బ్రిటన్‌కు చెందిన ఎరుపు, కంచుపసుపు చైర్‌మెన్ లార్డ్ నెవర్ వోర్స్ వీటిని మన దేశానికి పంపారు.

మితంగా దిగుమతుల పద్ధతి కొనసాగింపు

విదేశీ ద్రవ్యం కొరత ఫలితం: కేంద్ర మంత్రి మనూభాయ్‌షా ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:

విదేశ నూరక ద్రవ్య ఇబ్బందుల వల్ల "పరిమితమైన దిగుమతుల విధానాన్నే" కొనసాగించవలసిన ఆవశ్యకత ఏర్పడినట్టు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా నేడు ప్రకటించారు.

వివిధ రకాల వస్తువుల దిగుమతి విషయంలో ప్రభుత్వ విధానాన్ని సడలించే విషయంలో అశక్తతకు వివరాన్ని వ్యక్తపరుస్తూ,ఎగుమతులద్వారాను,ప్రాజక్టులతో ప్రమేయం లేని విదేశ సహాయం భారీయెత్తున లభించడంద్వారాను ఇతోధికంగా విదేశమారక ద్రవ్యం అందుబాటులోకి వచ్చిన వెంటనే దిగుమతులలో విధించిన కోతలను వీలైనంత వరకు భర్తీచేయగలమని శ్రీ షా వాగ్దానం చేశారు. దిగుమతి లైసెన్సులు జారీచేసే రానున్న గడువు కాలానికి సంబంధించిన విధానాన్ని వివరిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఎగుమతి, దిగుమతి వ్యవహారాల సలహా మండలి సమావేశాన్ని ప్రారంభిస్తూ, పరిశ్రమలకు అవసరమైన మౌలిక యంత్రాలు, ముడిసరుకులు, విడిభాగాలు అవిచ్ఛిన్నంగా లభిస్తూ ఉండాలనేదే ప్రభుత్వ అభిమతమని శ్రీ షా వివరించారు.

ఎగుమతి, దిగుమతి వాణిజ్య పర్యవేక్షక సంస్థ కార్యకలాపాల పరిధిని పరిశీలించే నిమిత్తం శ్రీ హెచ్. సి. మాథుర్ అధ్యక్షతన ఏర్పాటైన బృందం తమ నివేదిక ప్రథమ భాగాన్ని త్వరలోనే సమర్పించడం సంభవమని ఆ నివేదికలోని ప్రధానమైన సిఫార్సులను లైసెన్సులు జారీచేసే రానున్న గడువు కాలంలో ప్రభుత్వం అమలుజరపగలదనీ, శ్రీ షా వివరించారు.

స్టెర్లింగ్ నిల్వల స్థాయి ఈ నెల 5వ తేదీనాటికి 80 కోట్లు 50 లక్షల రూపాయలు మేరకు దిగజారినదని శ్రీ షా అన్నారు.

శ్రీ షా ఇంకా ఈ క్రింది విషయాలనుకూడా ప్రకటించారు: తేయాకు పరిశ్రమ పెట్టుబడి వ్యవహారాల సంఘం సిఫార్సులలో అధిక భాగాన్ని ప్రభుత్వం ఆమోదించింది. వాటిని అమలుజరిపే విషయం పరిశీలనలో ఉన్నది. జనవరి కొంత త్వరలోనే ఏర్పడే అవకాశం లేకపోయినా, ప్రస్తుతపు వంటకాలం ముగిసేవరకి మిగిలి ఉండే సరుకు నిల్వలు స్వల్పంగానే ఉంటాయి. ఎగుమతుల పెంపుదల చర్యగా కలకత్తాలో జనవరి వస్తువుల ప్రదర్శనకు శాశ్వత కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. అదనంగా మరి 45 వేల టన్నుల పొయాబీన్స్‌నూనె, మరి 55 వేల టన్నుల క్రొవ్వు దిగుమతికి లైసెన్సు జారీ కానున్నవి. దేశంలో వంటల నూనెల ధరల తగ్గుదలకు ఈ చర్య దోహదం చేయగలదు.

—:o:—

సైగాన్, ఫిబ్రవరి 14: దక్షిణ వియత్నాంలో వెనుకటి విదేశాంగమంత్రి అయిన శ్రీ ఫామ్ వుక్లేట్, దేశ ప్రధానమంత్రి అవ్వడానికి ఒప్పుకున్నట్లు తెలుస్తోంది.

రు 114 కోట్ల విలువగల ఆహార ధాన్యాలు నష్టం

ప్రణాళికా లక్ష్యాలను సాధించలేని ఫలితం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 15:

కొత్త ప్రాజెక్టుల క్రింద సాగయ్యే భూమిని లాయకీ చేయకపోవడంవల్ల తృతీయ ప్రణాళికలో అదనపు భూమి సాగుకు సంబంధించిన లక్ష్యాలు వెనుకబడుతున్నట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తోంది.

నీటి సరఫరా కాల్వలను, పొలాలలో కాల్వలను త్రవ్వకపోవడం వల్ల రెండవ ప్రణాళికలో ఈ లక్ష్యం దెబ్బతినగా ఇప్పుడు మరో కారణంతో ఈ లక్ష్యం వెనుక బడుతోంది.

ద్వితీయ ప్రణాళిక ఆఖరు నాటికి 132 లక్షల ఎకరాలను సాగుసౌకర్యం కలుగచేయాలని అంచనా వేయగా, 129 లక్షల ఎకరాలకు ఈ సౌకర్యం కలుగచేశారు. ఒక కోటి ఎకరాలకు ఈ సౌకర్యాన్ని వినియోగించుకో గలదని భావించగా, 959 లక్షల ఎకరాలకు ఉపయోగించుకున్నారు.

తృతీయ ప్రణాళికలో 163 లక్షల ఎకరాలకు అదనంగా ఈ సౌకర్యాన్ని కలుగచేయాలని లక్ష్యంగా పెట్టారు. దీనిలో 111 లక్షల ఎకరాలకు మాత్రం ఈ సౌకర్యాన్ని కలుగ జేయ గలరని భావించబడుతోంది. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకొనే ఎకరాల సంఖ్య 128 లక్షల నుండి నూరు లక్షలకు తగ్గ గలదని కూడా భావిస్తున్నారు.

సౌకర్యాలను కలుగ జేయడంలోను, వాటిని ఉపయోగించుకొనడంలోను ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించ గలిగి ఉంటే 115.8

ఉద్యోగుల శ్రేయస్సు రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

మంత్రి శ్రీ గురుమూర్తి హామీ : హైదరాబాద్‌లో రాష్ట్ర దుకాణాల ఉద్యోగుల సభలో ప్రసంగం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్ర 14 : ఉద్యోగుల శ్రేయస్సు పరిరక్షణకు ప్రభుత్వం న్యాయమైనదీ ఆచరణ సాధ్యమైనదంతా చేయగలదని కార్మిక మంత్రి శ్రీ గురుమూర్తి నేడిక్కడ హామీ యిచ్చారు.

శ్రీ గురుమూర్తి నేడిక్కడ "ఆంధ్ర ప్రదేశ్ షాప్ ఎంప్లాయీస్" ప్రత్యేక మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ జంటనగరాలలో గుమాస్తాలు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నవారని, ఎటువంటి త్యాగాలకైనా వెనుదీయబోరని అన్నారు.

ఆంధ్ర, తెలంగాణా దుకాణాల ఉద్యోగులకు కలిపి రూపొందించిన సమగ్రబిల్లు వారి కోర్కెలను చాలవరకు తీర్చగలదని ఆయన పేర్కొంటూ, వారు ఇచ్చిన సలహాలన్నీ సానుభూతితో పరిశీలింపబడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

శ్రీ వి. బి. రాజు ప్రసంగం

రోడ్డురవాణాసంస్థ అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు ఈ సభకు అధ్యక్షతవహిస్తూ ప్రభుత్వంతో సహకరించవలసిందిగా దుకాణాల ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

దుకాణాల ఉద్యోగుల శ్రేయస్సు పరిరక్షణకు శాసనం చేయడంలో మాజీ హైద్రాబాద్ ప్రభుత్వం ముందంజ వేసినదని, ఇప్పుడు సెలక్ట్ కమిటీ ముందున్న సమగ్రబిల్లు వారికి మరింతగా ప్రయోజనాలను చేకూర్చడం ఖాయమని ఆయన అన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో ఇటీవల పరిణామాలు, పంచవర్ష ప్రణాళికలద్వారా ప్రభుత్వ కార్యకలాపాలను గురించి ఆయన వివరిస్తూ, సమాజంలో నిమ్నవర్గాల జీవిత ప్రమాణాల పెంపుదలకు ఇంకా ఎక్కువ కృషి జరుగవలసి వున్న దన్నారు.

శాసనసభ ఉపసభాపతి శ్రీ వాసుదేవనాయక్ ప్రసంగిస్తూ, గుమాస్తాల శ్రేయస్సు పరిరక్షణకు కృషి జరుపడానికి వీలుగా ప్రభుత్వంపట్ల విశ్వాసం వుంచాలన్నారు.

శ్రీయుతులు బండారు నాగభూషణం (ఎం. ఎల్. ఎ), జి. వెంకటస్వామి మాట్లాడారు. రాష్ట్రంలో పదిలక్షలకుపైగావున్న దుకాణాల ఉద్యోగులంతా, పారిశ్రామిక సంస్థలలో కార్మికులందరి పట్టిన్నైన సంఘంగా నిర్మిస్తామన్నారు.

శ్రీ ఎర్రం సత్యనారాయణ ప్రసంగిస్తూ కొత్త చట్టం దుకాణాల ఉద్యోగుల కోర్కెలను తీర్చగల దన్నారు.

ఆప్తోమసంఘం కార్యదర్శి శ్రీ డి. వెంకటేశం వందన సమర్పణ చేశారు.

ఈ సమావేశం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ శ్రీయుతులు వి. వి. గిరి, పద్మజానాయుడు, డాక్టర్ కె. ఎల్. రావు, టి. సూర్యనారాయణ ప్రభృతులు సందేశాలు పంపారు.

తీర్మానాలు

ఆంధ్రప్రదేశ్ దుకాణాల ఉద్యోగుల ప్రత్యేక మహాసభ నేడిక్కడ జరిపిన ముగింపు సమావేశంలో ప్రస్తుతం సెలక్ట్‌కమిటీ పరిశీలనలోవున్న "ఆంధ్రప్రదేశ్ షాప్స్-ఎస్టాబ్లిష్‌మెంట్స్" బిల్లుకు తమ సమర్థనను వ్యక్తం చేసింది.

ఈ మహాసభలో పది తీర్మానాలు ఆమోదించారు.

ప్రస్తుతం తక్కువ వేతనం పొందుతున్న రాష్ట్రంలోని దుకాణాలలోని పదిలక్షల మంది గుమాస్తాలకు కనీసవేతనం ఇప్పటట్టు చూడాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించారు

కార్మిక సలహా సంఘాన్ని పునర్నిర్మించాలని కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

—:o:—

దక్షిణ వియత్నాం కొత్త ప్రభుత్వం

డాక్టర్ క్వాట్ ప్రధానమంత్రి

కొగల అవకాశం

సైగాన్, ఫిబ్రవరి 14: దక్షిణ వియత్నాం మాజీ విదేశాంగ మంత్రి డాక్టర్ ఫాయ్‌క్వెక్వాట్ తన కొత్త ప్రధాని కావడానికి అంగీకరించారని అభిజ్ఞ వర్గాలవారు నేడు చెప్పారు.

నేటి ఉదయం విశ్వాసం ప్రముఖులు సమావేశం అయ్యారు. ఆయన గృహానికి వెళ్లినవుడు ఆయన తన మంత్రి వర్గ నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు తెలుస్తున్నది.

గత సంవత్సరం లెఫ్టినెంట్ జనరల్ గుయెన్ ఖాన్ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా డాక్టర్ క్వాట్ పని చేశారు.

ప్రభుత్వ నిర్మాణానికి ప్రధాన ఉపప్రధాని డాక్టర్ గుయెన్‌లాయిన్ ప్రతిపాదించిన తర్వాతకొత్త మంత్రి మండలిని నియమించేయ వలసిందిగా డాక్టర్ క్వాట్‌ను సాయుధ దళాల మండలి కోరినట్లు తెలుస్తున్నది.

కొత్త ప్రభుత్వంలో మేజర్ జనరల్ గుయెన్‌వాన్‌థ్య ఉప ప్రధానిగా వియట్నాంలకు కాగలరని తెలుస్తున్నది.

ప్రధానితో సాదిక్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: నేటి సాయంత్రం కాశ్మీరు ప్రధాని శ్రీ జి. ఎం. సాదిక్ ప్రధాని శ్రీ శాస్త్రిని కలుసుకొని సంభాషించారు.

పాఠశాలలలో ఎ. సి. సి. రద్దు

వచ్చే ఏడాది నుంచి

కొత్త పథకం ప్రవేశపెట్టడానికి చర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: వచ్చే విద్యా సంవత్సరంనుంచి అన్ని సెకండరీ పాఠశాలలలోనూ జాతీయ దేహదారుఢ్య అభివృద్ధి దళం ఏర్పడటంతో "ఆక్సిలరీకేడెట్‌కోర్స్"ను రద్దు చేయడం జరుగుతుంది.

ఒక నిపుణుల సంఘం ఈ దళానికి శిక్షణ గురించే విషయంలో విద్యాశాలలకు సహకరించడానికి వివరంగా తరగతులవారి పాఠ్య ప్రణాళికను రూపొందించింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ కొత్త పాఠ్య ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వాల పరిశీలనకు పంపింది.

వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి జాతీయ దేహదారుఢ్యాభివృద్ధి దళాన్ని ప్రవేశపెట్టడానికి వీలుగా అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా రాష్ట్రాల విద్యా మంత్రులకు కేంద్ర మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా సూచించారు.

శ్రీ చాగ్లా రాష్ట్రాల విద్యా మంత్రులకు ఒక లేఖ వ్రాస్తూ ప్రస్తుతం జాతీయ క్రమశిక్షణ పథకం క్రింద పని చేస్తున్న శిక్షణాధ్యాపకులను ఆయా రాష్ట్రాలకు బదిలీ చేయాలని ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది.

పాఠశాలలలో ఎ. సి. సి. శిక్షణ కార్యక్రమం నిర్వహించిన ఉపాధ్యాయులు కొత్త పథకం క్రింద చేరడానికి అవకాశం కల్పించాలని శ్రీ చాగ్లా సూచించినట్లు కూడా తెలుస్తున్నది.

—:o:—

వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో కొత్త శాఖలు

తిరుపతి, ఫిబ్రవరి 14: వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో కెమికల్ యింజనీరింగు, ఆర్కియాలజీ లలో కొత్తగా శాఖలను ప్రారంభించాలనీ, ఫ్లీడియేషన్‌లో కొత్తగా పరిశోధనాలయాన్ని తెరవాలనీ, ఉన్నత పట్టభద్రుల శాఖలను యింకా పెంచాలనీ ప్రణాళికలు వేస్తున్నారు.

విశ్వవిద్యాలయపు స్నాతకోత్సవంలో వివిధ కమ్ప సమర్పిస్తూ, ఉపాధ్యక్షుడు శ్రీ వి. సి. వాసునరావు విన్న ఈ విషయం తెలియజేశారు.

స్నాతకోత్సవంలో 126 మంది పట్టభద్రులు పట్టాలు పుచ్చుకొన్నారు. 48వ మందికి పాస్టుద్వారా పట్టాలను పంపారు.

లారీ సర్వీసులు ప్రభుత్వంచే నిర్వహణ

జాతీయాభివృద్ధి మండలి ఉపసంఘం సూచన: రవాణాకు రు.750 కోట్లు ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13:

చతుర్థ ప్రణాళికాకాలంలో లారీ సర్వీసులను ప్రభుత్వం నిర్వహించాలని జాతీయాభివృద్ధి మండలికి చెందిన పారిశ్రామిక, విద్యుత్, రవాణా సంఘం నేడు సూచించింది.

దీనికితోడు అదే సమయంలో లారీ సర్వీసులను అభివృద్ధిపరచేందుకు ప్రైవేటు రవాణా పరిశ్రమకు అర్థికాది సమాయాలను సమకూర్చాలనికూడా ఈ సంఘం సూచించింది.

రవాణా సర్వీసులలో— ముఖ్యంగా అంతగా అభివృద్ధిపొందని ప్రాంతాలలో బస్సులను నడుపడానికి, సరుకు కూలీలు, చేనులు, పాలు, ఇతర వ్యవసాయోత్పత్తి పదార్థాలను రవాణా చేసేందుకు లారీ సర్వీసులను నిర్వహించడానికి సహకార వ్యవస్థకు ప్రోత్సాహం ఇవ్వాలని కూడా వీరు అభిప్రాయపడ్డారు.

విభిన్న రవాణా పద్ధతులన్నిటినీ కలిపి, పది సంవత్సరాలకు సరిపడే ఒక సమగ్ర పథకాన్ని రూపొందించాలని ఈ సంఘం సిఫార్సు చేసింది.

రోడ్డు రవాణా అభివృద్ధికి నాలుగవ ప్రణాళికలో రు. 750 కోట్లు కేటాయించారు. దీనిలో రు. 650 కోట్లు ప్రయివేటురంగానికి చెంది ఉంటుంది. తృతీయ ప్రణాళిక ఆఖరుకు ఉండే 80 వేల బస్సులను 1970—71 ఆఖరు నాటికి 128 వేలకు పెంచాలనీ, లారీలను 255 వేలనుంచి 477 వేలకు పెంచాలనీ లక్ష్యాలుగా నిర్ణయించారు.

ఈ సమావేశానికి ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ అశోకమెహతా అధ్యక్షత వహించారు. పంజాబ్, గుజరాత్, మహారాష్ట్ర, జమ్ము, కాశ్మీర్ప్రదేశ్,ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, మహారాష్ట్రాల రాష్ట్రాల నీటిపారుదల, విద్యుత్, పరిశ్రమలు, అర్థిక, ప్రణాళికాశాఖల మంత్రులు హాజరయ్యారు.

నాలుగో ప్రణాళికలో రవాణా పథకాలను రూపొందించడంలో అస్సాం, ఈశాన్య ప్రాంతాలకు నది, రోడ్డు, రైలు రవాణా పథకాలకు ప్రత్యేక శ్రద్ధ వహించవలసి ఉన్నదని ఈ సంఘం తెలియజేసింది.

దేశంలోని రోడ్డురవాణాను దృష్టిలో పెట్టుకుని రోడ్డు ప్లానింగ్‌ను రూపొందించాలని కోరారు.

రవాణా పథకాలకు, చిన్న, పెద్ద రేవు అభివృద్ధి పథకాలకు సన్నిహిత సంబంధం ఉండాలనీ, మధ్యరకం రేవుల అభివృద్ధిని సమిష్టి జాబితాలో చేర్చే విషయాన్ని పరిశీలించవలనికూడా ఈ సంఘం సూచించింది.

గ్రామాలలోని ఆహారపదార్థాల రవాణాకు, మార్కెటింగ్ సౌకర్యాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ లర్‌లోకేసింగ్ చర్చను ప్రారంభిస్తూ అన్నారు.

—:o:—

సమస్యా పరిష్కారానికి సమితికి స్థోమత లేదు"

ఆయూబ్ ప్రకటన : సమితి మనుగడ చిన్న రాజ్యాలకు అతి ముఖ్యమని వివరణ

లాహోర్, ఫిబ్రవరి 14 : ఐక్యరాజ్యసమితి తన నిర్ణయాలను సమర్థంగా అమలు చేసే స్థితిలో లేదని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఖాన్ నేడు ప్రకటించారు.

పెషావరు బయలుదేరిన బర్మా విప్లవ సమితి అధ్యక్షుడు జనరల్ నేవిన్‌కు వీడ్కోలు చెప్పిన సమ్మట రావల్పిండికి బయలుదేరే ముందు శ్రీ ఆయూబ్‌ఖాన్ పత్రికా విలేఖరులతో ప్రసంగించారు.

అంతర్జాతీయ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేంత సమర్థంగా సమితి నిర్మించబడలేదని ఆయన చెబుతూ, సమితి నియమావళిని ఒక తగాదాకు చెందిన రెండు పక్షాలు తు. చ. తప్పక పాటిస్తేనే తప్ప, సమితి వలన ప్రయోజనం ఉండదని తెలియజేశారు.

"సమితి అవసరం చిన్న చిన్న దేశాలకు ఎంతగానో ఉన్నది. బలవంతమైన దేశాలు తమను తాము ఎల్లకాలం రక్షించుకొనగలవు" అని శ్రీ ఆయూబ్ ప్రకటించారు.

సమితిని ఆయన బలపర్చటం ఈ వారంలో ఇది రెండవ సారి.

బలాయూల చెల్లింపు సమస్య ప్రపంచ సంక్షేమాన్ని విచ్ఛిన్నం చేయగల ప్రమాదం కలదని ఆయన అన్నారు.

కొన్ని రాజ్య ప్రతిపాదనలు సూచించినట్లే అమెరికా రష్యా దేశాలు బలాయు చెల్లించే విషయంలో తమ పట్టుదలను విడువలేదని ఆయన అన్నారు.

కాశ్మీరు సమస్యలో పాకిస్తాన్‌కు సమితి సలహా ఎట్టి నిర్ణయం జరుగుతాయనుటకే తాము సమితి మనుగడకే ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు.

సహకారశాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి ఈ 18 వ తేదీన ఇక్కడనుంచి గూడూరుకు బయలుదేరి వెడతారు. అక్కడనుంచి తిరుపతి వెళ్లి, ప్రాంతీయ సహకార సమావేశం హాజరవుతారు. 21 వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

బంగారు మారకి విధానానికి రష్యా సమర్థన

మాస్కో, ఫిబ్రవరి 14 : అంతర్జాతీయ ఆర్థిక వ్యవహారాలలో తిరిగి బంగారు మారక విధానం ప్రవేశపెట్టబడాలని ఫ్రెంచి అధ్యక్షుడు శ్రీ డిగాల్ చేసిన సూచనను రష్యా కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్డా బలపర్చింది.

"అబ్జర్వర్" అనే మారుపేరుతో శ్రీ డిగాల్ ప్రతిపాదనను బలపరుస్తూ ఎవరో వ్రాసిన వ్యాసాన్ని ప్రావ్డా ప్రచురించింది. సూచనలుగా ఒక రాజకీయ యోధుడే యీ మారుపేరుతో వ్యాసాలు వ్రాస్తారని ప్రతీతి.

ఫిబ్రవరి 4 వ తేదీని శ్రీ డిగాల్ జరిపిన పత్రికాగోష్ఠి "కుతూహలమైన రాజకీయ పరిణామాలకు అవకాశం యిస్తుందని" సోవియట్ వార్తాసంస్థ టాస్ పేర్కొన్నది.

చైనాతోసహా అయిదు అగ్రరాజ్యాల మహాసభ జరగాలని ఫ్రెంచి నాయకుడు చేసిన ప్రతిపాదనను ప్రస్తావించి "సమితి నియమావళిని తు. చ. తప్పకుండా ఆచరించటమే యిప్పుడు ముఖ్యం" అని ప్రావ్డా వ్యాసం పేర్కొన్నది.

—:o:—

అమెరికాకు చైనా 316 వ హెచ్చరిక

హాంగ్‌కాంగ్, ఫిబ్రవరి 14 : చైనా ప్రాంతీయ జలాలలోనికి అమెరికా యుద్ధనౌకల ప్రవేశం సందర్భంలో కమ్యూనిస్టు చైనా నిన్న 316 వ సారిగా వాషింగ్టన్‌కు తీవ్ర హెచ్చరికను చేసినదని నేడు చైనా వార్తా సంస్థ వెల్లడించింది.

ఫ్లోరిడా రాష్ట్రం సమీపంలో అమెరికా యుద్ధ నౌకలు నిన్న మొన్న చైనా ప్రాంతీయ జలాలలోనికి అక్రమంగా ప్రవేశించాయని ఆరోపించబడింది.

ఆగ్నేయాసియాలో కమ్యూనిస్టు వ్యాప్తికి అమెరికా ప్రతిఘటన

స్వతంత్రపార్టీ హర్షం

బొంబాయి, ఫిబ్రవరి 14 : ఆగ్నేయాసియాలో "కమ్యూనిస్టులు చొచ్చుకు రావటాన్ని నిరోధించేందుకై అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ తీసుకొంటున్న చర్యలను భారత స్వతంత్రపార్టీ సర్వప్రతినిధిసభ బలపర్చింది. ఇండో చైనాలో తమ బలాలను ఉపసంహరించవలసిందని తమపై కొనిరాబడిన ఒత్తిడిని ఆయన తట్టుకొని ఆయన తమ కోరికలను మరింత పెంపొందించటానికి నిశ్చయించటంపట్ల తమ సంతృప్తిని యీ పార్టీ ప్రకటించింది.

లావోస్, దక్షిణ వియత్నాంలపై ఉత్తరాది నుండి జరిగే దాడి, మలేషియాపై ఇండోనేషియా దురాక్రమణలవలన, భారతదేశం చుట్టుపట్ల కమ్యూనిస్టు చైనా, దాని ఉపగ్రహాల ప్రభావం మరింతగా పెరిగిపోతుంది. దీనివలన ఆగ్నేయాసియాలో కమ్యూనిస్టు చైనా దురంతాలు ప్రమాదభరితంగా తయారవుతాయి.

"భారతదేశంపై చైనా దురాక్రమణ దృష్ట్యా, లావోస్, దక్షిణ వియత్నాం, మలేషియాల స్వాతంత్ర్య పరిరక్షణ ఎంతో ముఖ్యం" అని వారు తీర్మానంలో పేర్కొన్నారు.

నాగరాష్ట్రంలో శాంతిసంఘం చేస్తున్న కృషిని అభినందిస్తూ ప్రతినిధిసభ మరొక తీర్మానం చేసింది.

ఇటీవలే నాగరాష్ట్రంలో పర్యటించి వచ్చిన పార్లమెంటు సభ్యుల సంఘంలో సభ్యులయిన శ్రీ రంగా, శ్రీ మసానీలు తమ పర్యటన సారాంశాన్ని నివేదించారు. భారత అధికారులూ, నాగ విద్రోహులు కుదుర్చుకొన్న కాల్పుల విరమణ ఒప్పందంవలన కలిగిన శాంతి సౌఖ్యాలను నాగరాష్ట్ర ప్రజలు హర్షిస్తున్నారని వారు పేర్కొన్నారు.

ఆహార సమస్యపై మరొక తీర్మానంచేస్తూ ధాన్యం రవాణాపై నిర్బంధాలవలన ఉత్పత్తిలో లోటు, ధరలు పెరగటం, అవినీతి ఎక్కువ గావటం సంభవించిందని పేర్కొన్నారు.

మద్రాసులో 800 మంది రౌడీల విడుదల

ప్రశాంత పరిస్థితి దృష్ట్యా పోలీసుల చర్య

మద్రాసు, ఫిబ్రవరి 14—మద్రాసు నగరంలో సామాన్యులు పరిస్థితి నెలకొనడంతో, హింసా వ్యతిరేకాందోళన సందర్భంగా గత మూడు రోజులుగా పోలీసులు నిర్బంధించిన 800 మంది రౌడీలను నేడు విడుదల చేసినట్లు పోలీసు వర్గాలవారు తెలియజేశారు.

ఒక కళాశాల విద్యార్థితో కూడా మరి 26 మందిని కూడా విడుదల చేశారు. నిర్దిష్టమైన ఆధారాలు లేకుండా ఇంకా నిర్బంధంలో వున్న మరికొన్ని వారి విడుదల విషయాన్ని పరిశీలిస్తామని వారు పరిశీలిస్తారు.

నగరంలో పోలీసుల గస్తీ కొనసాగుతుంది. హింసా చర్యలకు దిగే రౌడీలను కాల్చివేసే ఉత్తర్వు అమలులోనే ఉంటుంది. ఈ విషయాన్ని పోలీసు కమిషనరు తెలియజేశారు.

ఎగ్మూరునుంచి మీటరుగేజి మార్గంపై నేటినుంచి రైళ్ళ రాకపోకలు ప్రారంభమవుతాయని రైల్వే అధికారి ఒకరు తెలిపారు. నిర్బంధచర్యలు రైళ్లను అప్పుడప్పుడు నడుపుతున్నారు.

పిల్లుపురం, తిరుచినాపల్లి మధ్య టెలిఫోన్ సంబంధాలు ఇంకా పునరుద్ధరించబడలేదు.

ఎగ్మూరు నిన్న రైళ్లన్నీ అలస్యంగా నడుకున్నాయి.

ధర్మపురి ఉప ఎన్నిక

ఏప్రిల్ 10 కి వాయిదా

మద్రాసు, ఫిబ్రవరి 14 : సేలంజిల్లా ధర్మపురి నియోజకవర్గంనుంచి రాష్ట్ర శాసనసభకు ఈ 22 వ తేదీన జరుగవలసిన ఉపఎన్నిక ఏప్రిల్ 10 వ తేదీకి వాయిదా పడింది.

ఎన్నికల ప్రధానాధికారి శ్రీ కె. వి. కె. సుందరం ఈ మధ్యాహ్నం, కాంగ్రెసు, డి. ఎం. కె., కమ్యూనిస్టు పార్టీల ప్రతినిధులతో సమాలోచనలు జరిపిన అనంతరం ఈ నిర్ణయం జరిగింది. ఇటీవల సంభవించిన కల్లోలాలను, ఆ నియోజకవర్గంలో నెలకొనిఉన్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, పోలింగ్ కొన్ని వారాలపాటు వాయిదా వేయటం అవసరమని రాజకీయ పక్షాల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. అందుకు అనుగుణంగా ఎన్నికల సంఘం పోలింగును 10 వ తేదీకి వాయిదా వేసి, ఉప ఎన్నిక ముగింపుకు ఏప్రిల్ 15 వ తేదీవరకూ గడువు పొడిగించింది.

కౌలాలంపూర్ లో పరిస్థితి మెరుగుపడుతోంది

పతిపక్షాలకు ఇండోనీషియా ఆర్థికసాయం చేస్తున్నట్లు వెల్లడి

కౌలాలంపూర్, ఫిబ్రవరి 14:

సులుగుపు వారుమరియు నాయకులకు అరెస్టు చేసినందుకు నిరసనగా అల్లర్లు జరిగిన దరిమిలా, కౌలాలంపూర్‌లో పరిస్థితి పూర్తిగా అదుపులో వున్నదని తెలుస్తోంది.

అంతే, కర్ఫ్యూను తరిగి ఈ రాత్రి ఎత్తివేస్తారు నగరంలో కీలక స్థానాన్నింటిలోను పోలీసులు, సశస్త్ర దళాలు నిలకడగా నున్నాయి

సదర్శనలను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు ఇచ్చినందుకు నిరసనగా ప్రదర్శనలు జరిపేందుకు ప్రజలు జనసమీకరణతో ప్రదర్శనలు జరిపి వారు గుమిగూడడం కిటికీ తలుపులు మూసివేశారు. దాదాపు 100 మంది అరెస్టయ్యారు.

ఆ తరువాత భద్రతాచర్యలు పరిస్థితి మరింత నిన్న ఉదయం నాగరు సోదిలను కిటికీ తలుపులను నిర్బంధించింది

మొత్తం మలేషియా తీరంలో ఇండోనీషియా రాయబారి దిగిన సంఘటనతో ఈ ప్రదర్శనలకు సంబంధం వున్నదని సమాచార మంత్రి శ్రీ సెను అబుల్ రహ్మాన్ చెప్పారు.

ఈ లోగా, మలేషియా తీరంలో దిగిన 14 మంది ఇండోనీషియా వారిని అరెస్టు చేశారు. వారు తొమ్మిది మందిని అరెస్టు చేశారు ఈ సంబంధంలో ఒకరు మరణించారు

ఇండోనీషియా, ఇండోనీషియా ప్రచారకులు మలేషియా అధ్యక్షుడు అని వర్ణించే ఫ్రాంక్ బోయిస్కీ సూన్ (సోషలిస్టు ఫ్రంట్ నాయకుడు) డిటెన్షన్ లేదంటే వారిని తిరుపుకోవాలని తలచినట్లు నిన్న సాయం తం ఆర్థిక మంత్రి టాన్‌చాయిన్ సింగపూర్‌లో చెప్పారు.

ఇరాక్ ఇక్కడ సంయుక్త మలేషియా జాతీయ సమితి కొత్త భవనాన్ని ప్రారంభించి డాక్టర్ మలేషియా సభలో నన్న దృష్ట్యా సింగపూర్‌లో భద్రతా వ్యక్తులు గట్టి చేయబడినాయి.

ఈ రోజు, పెద పెద్ద కత్తులు, బాకులు, పిలిపెయిన్ కీపాన్, సెలు చైమలతోపాటు కొన్ని ఆయుధాలను వశపరచుకున్నారని పోలీసులు చెప్పారు

"నేటి ఊరేగింపు శాంతియుతంగా జరిగాయి ఉద్రేకపడినవి. దుర్మార్గులు, పోకిరీ కుర్రవాళ్లు కాని వారు చాలా మంది ఈ ఊరేగింపులో చేరారు" అని ప్రముఖ పత్రికా నాయకుడు డాక్టర్ టాన్ చీఖూన్ చెప్పారు.

ప్రతిపక్ష రాజకీయ పార్టీలు పార్టీకి తాము ఇండోనీషియా నుండి డబ్బు తీసుకున్నట్లు నిర్బంధంలోనున్న ఫ్రాంక్ బోయిస్కీ ఇండోనీషియా రేడియో ప్రసారం చేసి దీనిలో ఆయనను, మరి ఇద్దరిని విదేశాలకు పంపించివేయడానికి సన్నాహాలు పూర్తయ్యాయని ఇండోనీషియా సమాచారశాఖలో పనిచేసే ప్రభుత్వాన్ని వారు ఏర్పాటు చేసుకోవాలని రికార్డు చెప్పింది.

మలేషియా ప్రభుత్వానికి శత్రువైనట్టు ఇండోనీషియా ప్రభుత్వానికి తమ సానుభూతి వుందని ఆ రేడియో విజ్ఞప్తి చేసింది.

శాసన ఎన్నికలలో తిరుగుబాటుదారులకు తన పార్టీకి ఇండోనీషియా 105,000 డాలర్లు ఇచ్చిందని నిర్బంధంలోవున్న మలేయిక్ ఇస్లామిక్ పార్టీ ఉపాధ్యక్షుడు డాటో రజాక్ హుసేన్ అంగీకరించినట్లు కూడా అరికార్డులో వుంది.

కార్మిక, రవాణాశాఖలమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ఈ 19 వ తేదీ సాయంత్రం కాలంలో ఖమ్మంమెట్టుకు బయలుదేరి వెడతారు. అమ్మవారిని ఆయన జిల్లా సమాచార కేంద్రాన్ని తిలకిస్తారు. ఆర్. టి. సి. బస్సు డిపోను తనిఖీ చేస్తారు. ఆరోజే హైదరాబాదుకు తిరిగివస్తారు.

కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్‌వల్ల ఆరోగ్యము కలుగును

ఫోస్‌ఫోమిన్‌లో విటమిన్ బి కాంప్లెక్స్ మరియు అనేక గ్లయిసరో ఫాస్ఫేట్‌లు గలవు...అవి మీ కుటుంబమును దారుఢ్యముగా, సరదాగా, ఆరోగ్యముగా నుంచును. ఇంట్లో ఫోస్‌ఫోమిన్‌తో, అలసట, అయాసము ఇంక ఎంతమాత్రమూ వుండవు. ఫోస్‌ఫోమిన్ శక్తి నిచ్చును. ఆకలిని అధికము చేయును. సహనశక్తిని పెంపొందించును. మరియు శరీరముయొక్క నిరోధక శక్తిని ఎక్కువ చేయును. కుటుంబములో అంతా ఫోస్‌ఫోమిన్‌తో ఆరోగ్యమును పొందుదురు — అది ఆకుపచ్చ పండు రుచిగల విటమిన్ టానిక్.

SQUIBB A century of experience builds faith , SARABHAI CHEMICALS

Shilpi SC 43A Tel

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd.. by S. Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad. Phone; Vijayawada ; 272 & 2660.